


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 12 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## పోలింగ్‌కు ముందే
# చేతులెత్తేసిన బీజేపీ



మరికొద్ది గంటల్లో జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. జమ్మూ కాశ్మీర్‌కు మూడు దశల్లో ఎన్నికల్లో జరగనున్నాయి. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25 మరియు అక్టోబర్ 1న ఎన్నికలు జరగనున్నాయి. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూ కశ్మీర్‌లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరగుతున్నాయి. ఇటీవలి ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో అధిక ఓటింగ్ శాతం నమోదైంది. ఆర్టికల్ 370ని 2019 రద్దు చేసిన తర్వాత జమ్మూ మరియు కాశ్మీర్ రాజకీయ దృశ్యం ఒక్కసారిగా మారిపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తు పాలనను నిర్వచించనున్నాయి. కాశ్మీర్ జనాభాలో ముస్లింలు 96 శాతానికి పైగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీ 2014లో 60 శాతం కంటే ఎక్కువ ఓటింగ్‌తో 25 సీట్లు గెలుచుకుంది. ప్రత్యేక హోదా రద్దు తర్వాత జరగనున్న ఈ ఎన్నికలు మిగతా 2లో..

# ఢిల్లీ సీఎంగా ఆతిషి

## షీలా దీక్షిత్ తరువాత తొలిసారిగా: కొత్త మంత్రివర్గం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకురాలు, మంత్రి ఆతిషి మెర్లీనా సింగ్ ఎన్నికయ్యారు. కొద్దిసేపటి కిందటే ఆమ్ ఆద్మీ పార్టీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఆప్ శాసన సభా పక్షం ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ప్రస్తుత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమెను ప్రతిపాదించారు. కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, గోపాల్ రాయ్ బలపరిచారు. 11 సంవత్సరాల తరువాత ఢిల్లీకి మరోసారి మహిళ ముఖ్యమంత్రి అయ్యారు. గతంలో ఢిల్లీకి షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆమె తరువాత మళ్లీ మహిళకు పట్టం కట్టడం ఇదే తొలిసారి. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి షీలా దీక్షిత్ సారథ్యాన్ని వహించిన విషయం మిగతా 2లో..



## ఆంధ్రాలో జే బ్రాండ్ లిక్కర్‌కు
# చెక్

## సీఎంతో మంత్రి వర్గం ఉప సంఘం చర్చలు

ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం విధానం వలన వేలాది మంది ఆడపడుచుల మంగళసూత్రాలు తెగిపోయాయని, మద్యం తాగి చనిపోయిన వాళ్ళ కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయని కూటమి ప్రభుత్వంలోని మంత్రులు మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో జే బ్రాండ్ లిక్కర్ విక్రయించడంతో మద్యం తాగడానికి బానిసలు అయిన వాళ్ళ జీవితాలు నాశనం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ లోని మంత్రులు ఆరోపించారు. వైసీపీకి తగినబుద్ధి చెబుతాం, ప్రపంచ బ్యాంకుకే తప్పుడు సమాచారం, మంత్రి నారాయణ ఆంధ్రప్రదేశ్ లోని చాలా మంది మందుబాబులు జే బ్రాండ్ లిక్కర్ తాగడం వలన వారి జీవితాలే నాశనం అయ్యాయని కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రుల ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ జే బ్రాండ్ మద్యం కనపడకుండా చేస్తామని, త్వరలో కొత్త మద్యం పాలసీ అమలులోకి వస్తుందని కూటమి ప్రభుత్వంలోని మంత్రులు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చేసిన ఆగడాలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది. ఇదే సమయంలో నూతన మద్యం విధానంపై సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ ఉప సంఘంతో చర్చించారు. అనంతరం మంత్రులు కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ మిగతా 2లో..

## చంద్రబాబుకు వివేకా కుమార్తె రిక్వెస్ట్



ఏపీలో తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో న్యాయం కోసం కొంతకాలంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న ఆయన కుమార్తె సునీతారెడ్డిని గత వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసింది. వివేకా మిగతా 2లో..


## ఈనెల 19న తెలుగు సినీ హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి కాంస్య విగ్రహం ఆవిష్కరణ



4

## తిరుమలలో టీటీడీ ఈవో
# ఆకస్మిక తనిఖీలు

### వరుస సెలవులు, శ్రీవారి దర్శనం



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :**

టీటీడీ ఈవో జే శ్యామలరావు, టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం తిరుమలలోని సీఆర్ఓ జనరల్, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం టీటీడీ ఈవో మిగతా 2లో..

# జగన్ గుర్తు పెట్టుకో!

### తిరుమల శ్రీవారితో పెట్టుకుంటే అడ్రస్ గల్లంతు నారా లోకేష్ వార్నింగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మరోసారి మండిపడ్డా.రు. లేనివి ఉన్నట్లు క్రియేట్ చేసి వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్ళి తప్పుడు ప్రచారం చేసే వైఎస్ జగన్ మరోసారి మా మీద లేనిపోని ఆరోపణలు మిగతా 2లో..

## పార్టీ వీడినా....
# నష్టం లేదు

### బాలినేనిపై తేల్చేసిన జగన్..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

మాజీ మంత్రి ,వైసీపీ కీలక నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం ఆ పార్టీకి, అధినేత జగన్‌కు పెద్ద తలనొప్పిగానే మారింది. రెండోసారి మంత్రివర్గ విస్తరణ సందర్భంగా మంత్రి పదవి నుంచి తొలగించిన మిగతా 2లో..

## వైసీపీ గుట్టు రట్టు చేసిన
# భూమా అఖిల



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వైఎస్ జగన్ హయాంలో ఉన్నత విద్యా వ్యవస్థ-ఎలాంటి దుర్భర పరిస్థితులను ఎదుర్కొందో తెలియజెప్పే ఉదంతం ఇది. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దామంటూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చెప్పుకొన్నప్పటికీ.. ఉన్నత చదువులు మాత్రం ఆ స్థాయిలో సాగలేదని స్పష్టం చేసే ఘటన ఇది. ప్రభుత్వ కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాల మాట అటుంచితే కనీసం ల్యాబొరేటరీలు కూడా అందుబాటులో ఉండకుండా పోయాయి. అయినప్పటికీ- కెమిస్ట్రీ విద్యార్థులు పైతరగతులకు ఎలా ప్రమోట్ కాగలిగారనేది అర్థం కాని విషయం. ఇది- 2016లో బిహార్ పాఠశాల విద్య పరీక్షల కుంభకోణానికి ఏ మాత్రం తీసిపోదనే అభిప్రాయాలు ఉన్నాయి. పార్టీ వీడినా నష్టం లేదు..బాలినేనిపై తేల్చేసిన జగన్..? జగన్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కళాశాలల పనితీరు ఎంత అధ్వాన్నంగా తయారయ్యాయనే విషయాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన తెలుగుదేశం శాసన సభ్యురాలు, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కళ్లకు మిగతా 2లో..

## దేశానికి ఎనర్జీ స్టోరేజ్
# క్యాపిటల్‌గా ఏపీ



**గాంధీనగర్:** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్-2024'లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు, మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ మిగతా 2లో..

## త్వరలో జర్నలిస్టులకు
# ఇళ్ల స్థలాలు..!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అనుభవం, అర్హత కలిగిన జర్నలిస్టులందరికి త్వరలో ఇళల స్థలాలు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పాలసీ తీసుకొస్తామని వివరించారు. వరంగల్ నగరానికి సంబంధించి నాళాలు ఆక్రమణలు తొలగిస్తామని మంత్రి చెప్పారు. అలాగే బీపీఎల్ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని పేర్కొన్నారు. డబుల్ మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## చేతులెత్తేసిన బీజేపీ

రాష్ట్ర భవిష్యత్తు పాలనలో శాశ్వత మార్పును చూపుతుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పోలింగ్‌కు ముందే ఇక్కడ బీజేపీ చేతులెత్తేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం 47 స్థానాల్లో ఉండగా, బీజేపీ కేవలం 19 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దించింది. మిగిలిన 28 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించలేదు. దీంతో బీజేపీకి ఆయా నియోజకవర్గాల్లో ప్రతికూల పరిస్థితులు ఉన్నాయి అనే అనుమానాలు అందరిలోనూ నెలకొన్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సైతం బీజేపీ కాశ్మీర్‌లో తమ అభ్యర్థులను పోటీకి దించలేదు. జమ్మూలో మాత్రమే అభ్యర్థులను నిలబెట్టి..2 లోక్ సభ స్థానాలను బీజేపీ గెలుచుకుంది ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూ కశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితులు బాగా తగ్గాయి అని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరి అలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు బీజేపీ ఎందుకు పూర్తి స్థాయిలో పోటీ చేయడం లేదో ఎవరికి అర్థం కావడం లేదు. బీజేపీకి ఇక్కడ గెలుపుపై నమ్మకం సన్నగిల్లిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. బీజేపీ నేతలు పైకి ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికి అక్కడి పరిస్థితులు మాత్రం ఆ పార్టీకి అంత అనుకూలంగా లేవని తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లో బీజేపీ ఆరు నుంచి ఏడు స్థానాల్లో విజయం సాధించే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరి కాశ్మీర్ ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో చూడాలి.

## ఢిల్లీ సీఎంగా ఆతిషి

తెలిసిందే. 2013 నాటి ఎన్నికల్లో ఆమె ప్రభుత్వం ఓడిపోయింది. కీలక పరిణామాలు- శాసన సభాపక్షం భేటీకి పిలుపు: కొత్త సీఎం ఎవరో తేలింది? ప్రస్తుత కేబినెట్‌లో ఆతిషి.. అయిదు మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్నారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, పర్యాటకం, ఆర్ట్స్, కల్చర్, లాంగ్వేజ్, పబ్లిక్ వర్క్స్, విద్యుత్ శాఖల మంత్రిగా ఉన్నారు. కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆమె ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నప్పుడు చురుగ్గా వ్యవహరించారు ఆతిషి. బీజేపీ ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టగలిగారు. ఉన్నత విద్యావంతురాలు. రాజకీయాల్లోకి రాకముందు సామాజిక కార్యకర్తగా వ్యవహరించారు. వివాద రహిత నాయకురాలిగా ఆమెకు మంచి పేరు ఉంది. కేజ్రీవాల్ నివాసంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఈ లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో మంత్రులు ఆతిషితో పాటు కైలాష్ గెహ్లోట్, సౌరభ్ భరద్వాజ్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్ హాజరయ్యారు. ఎమ్మెల్యేలందరూ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేజ్రీవాల్ రాజీనామాకు ముహూర్తం: వాట్ నెక్స్ట్? ఆతిషిని తమ లెజిస్లేటివ్ పార్టీ నాయకురాలిగా ఎన్నుకున్నట్లు రూపొందించిన పత్రంపై వాళ్లందరూ సంతకం చేశారు. దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు అందజేయనున్నారు. ఈ సాయంత్రం 4:30 గంటలకు వాళ్లందరూ కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లనున్నారు. అదే సమయంలో అరవింద్ కేజ్రీవాల్ తన రాజీనామా పత్రాన్ని ఎల్జీకి అందజేస్తారు. ఆదే సమయంలో ఢిల్లీ మంత్రివర్గ విస్తరణ సైతం చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అరవింద్ కేజ్రీవాల్ పరిధిలో ఉన్న శాఖలను ఆతిషి స్వీకరిస్తారు. ఆమె ఆధీనంలో ఉన్న శాఖలను పర్యవేక్షించడానికి మరొకరిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. కొండ్లి శాసన సభ్యుడు కుల్‌దీప్ కుమార్‌ను కేబినెట్ బెర్త్ ఖరారావుతుందని తెలుస్తోంది.

## ఆంధ్రాలో జే బ్రాండ్ లిక్కర్‌కు...

కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వైసీపీ లీడర్ కు వాగిపోయింది, ఎన్ని కోట్లు ఫైన్ వేశారంటే, జగన్ చూపించిన దారి ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు విక్రయించిన జే బ్రాండ్ నాసిరకం మద్యంపై మంత్రులు మండిపడ్డారు. జగన్ అండ్ కో వారి జేబులు నింపుకోవడానికి దిక్కుమాలిన మద్యం బ్రాండ్లు విక్రయించారని మంత్రులు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో మల్టీ నేషనల్ బ్రాండ్ల లిక్కర్ కంపెనీలు అడుగుపెట్టకుండా జగన్ అండ్ కో కుట్రలు చేశారని మంత్రులు మంత్రుల ఆరోపించారు. త్వరలోనే తక్కువ ధరకు పాత మద్యం బ్రాండ్లు విక్రయించడానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యం గురించి చంద్రబాబు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నదని మంత్రులు వివరించారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం విధానం అమలులోకి వస్తుందని మంత్రులు మరోక్షంగా చిన్న క్లూ ఇచ్చారు. అయితే రెండు రోజుల్లో అధికారికంగా ఓ ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలిసింది.

## వివేకా కుమార్తె రిక్వెస్ట్

పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ ఎస్పీ రాంసింగ్, సునీతారెడ్డి, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు ఇంకా పెండింగ్ లోనే ఉంది. దీనిపై ఇవాళ సునీతారెడ్డి సీఎం చంద్రబాబును కలిశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వివేకానందరెడ్డి హత్య కేసును సీబీఐ చురుగ్గా దర్యాప్తు చేస్తున్న సమయంలో ప్రభుత్వ పెద్దలు దీన్ని పక్కదోవ పట్టించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఇదే క్రమంలో వివేకా పీఏ కృష్ణారెడ్డితో సీబీఐ ఎస్పీ రాంసింగ్ తో పాటు సునీతారెడ్డి దంపతులపై కేసు పెట్టించారు. దీనిపై వీరు కోర్టుల్లో ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. అయినా పోలీసులు నమోదు చేసిన కేసు కావడంతో దీన్ని తిరిగి ప్రభుత్వమే వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి. ఆంధ్రాలో జే బ్రాండ్ లిక్కర్ కు చెక్, సీఎంతో మంత్రి వర్గం ఉప సంఘం చర్చలు దీంతో ఇవాళ వివేకా కుమార్తె సునీతారెడ్డి తన భర్త రాజశేఖర్ రెడ్డితో కలిసి సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివేకా హత్య, అనంతర పరిస్థితులు, దర్యాప్తు, తమపై పోలీసులు పెట్టిన కేసు గురించి ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు తనకు అన్ని వివరాలూ తెలుసన్నారు. పోలీసులు సునీతారెడ్డి దంపతులుపై పెట్టిన కేసు వివరాలు తెప్పించుకుని ఆమెకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి పంపారు. దీంతో సునీతారెడ్డికి ఊరట దక్కినట్లయింది.

## ఆకస్మిక తనిఖీలు

శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా వరుస సెలవులు, పురటాసి మాసం రావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగిందని అన్నారు. వైసీపీకి తగినబుద్ధి చెబుతాం, ప్రపంచ బ్యాంకుకే తప్పుడు సమాచారం, మంత్రి నారాయణ రద్దీ పెరగడంతో పాటు, ఎస్ఎస్‌డీ టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 20 గంటల నుండి 24 గంటల సమయం పడుతోందని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. కావున శ్రీవారి దర్శనం కోసం భక్తులు తమ వంతు వచ్చే వరకు భక్తులు ఓపికతో వేచి ఉండాలని టీటీడీ ఈవో శ్యామలరావు మనవి చేశారు. తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోవడం వలన ఎస్ఎస్ డీ టోకన్లు లేని భక్తులు శ్రీవారి దర్శనం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతోందని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. క్రేన్ 4 దగ్గరకు వినాయకుడు.. పోటెత్తిన భక్తులు.! ఎ %ఐవశ్రీఖఅస్త్రుఋఖు ఎ ాఅవఐఅఅఋఖు ఎవశ్రీబస్త్రబ% వైకుంఠం కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్‌లు, బయట క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పాలు, టీ, కాఫీలను టీటీడీ యాజమాన్యం నిరంతరాయంగా అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిందని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను కూడా టీటీడీ నియమించిందని టీటీడీ ఈవో జే శ్యామలరావు, చెప్పారు. వైసీపీ లీడర్ కు వాగిపోయింది, ఎన్ని కోట్లు ఫైన్ వేశారంటే, జగన్ చూపించిన దారి అంతకుముందు నారాయణగిరి షెడ్లు, బయట క్యూ లైన్ల వద్ద అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీని టీటీడీ ఈవో జే శ్యామలరావు పరిశీలించారు. సీఆర్ వో వెనుక భాగాన యాత్రికులు వేచి ఉండేలా ఒక వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను టీటీడీ ఈవో జే శ్యామలరావు ఆదేశించారు. ఆ తర్వాత, ఆయన సీఆర్‌ఓ వద్ద ఉన్న యాత్రికుల సమాచార కౌంటర్‌ను టీటీడీ ఈవో జే శ్యామలరావు పరిశీలించారు. యాత్రికులకు వసతి మరియు ఇతర సౌకర్యాలపై మెరుగైన సమాచారం ఎలా తెలియజేయాలనే దానిపై సంబంధిత సిబ్బందికి టీటీడీ ఈవో శ్యామలరావు, కొన్ని సూచనలు చేశారు.

## జగన్ గుర్తు పెట్టుకో!

చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. జగన్ నువ్వు ఎవరితోనైనా పెట్టుకో తిరుమల శ్రీవారితో పెట్టుకుంటే నీకే మంచిది కాదని మంత్రి నారా లోకేష్ మాజీ సీఎం జగన్ ను హెచ్చరించారు. వైసీపీకి తగినబుద్ధి చెబుతాం, ప్రపంచ బ్యాంకుకే తప్పుడు సమాచారం, మంత్రి నారాయణ విజయవాడలో మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకలు తిరుమలలో జరిగినట్లు మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చెప్పి దాన్ని నిజం చేయాలనే భ్రమతో మాజీ సీఎం జగన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సెక్స్ లో పోస్ట్ చేశారు. ఫేక్ జగన్ నువ్వు మారవు, నీ ఫేక్ మూకలు కూడా మారవు, ఫేక్ చేసి చేసి 151 సీట్లు ఇప్పుడు 11 సీట్లకు వచ్చాయని, నువ్వు ఇలాగే ప్రవర్తిస్తే ఒక్క సీటు కూడా రాదని మంత్రి నారా లోకేష్ మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి ఎక్స్ లో వ్యంగంగా పోస్టు చేశారు. విజయవాడలో మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకలను తిరుమలలో పుట్టిన రోజు వేడుకలు జరిగినట్లు మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. తిరుమల ఏడుకొండలపై నీ విష రాజకీయాలు మానుకోవాలని మంత్రి నారా లోకేష్ వైసీపీ అధినేత జగన్ కు హితువు పలికారు. రెండు రోజుల క్రితమే మంత్రి నారా లోకేష్ పై మాజీ సీఎం జగన్ పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ లో విద్యాశాఖను సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్ కలిసి భ్రష్టుపట్టిస్తున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. జగన్ ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ కూడా ఆయన స్టైల్ లో కౌంటర్ ఇచ్చారు. విజయవాడ వరదల విషయంలో కూడా జగన్ చేసిన ఆరోపణలపై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. ఇప్పుడు మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకల విషయంలో మాజీ సీఎం జగన్ పై మంత్రి నారా లోకేష్ మరోసారి విరుచుకుపడ్డారు.


## భూమా అఖిల

కట్టినట్టు వివరించారు. వన్ ఇండియాకు ఎక్స్‌క్లూజివ్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వివరాలను వెల్లడించారు. చెబితే మీరు నమ్మకపోవచ్చు గానీ- పైతరగతులకు వెళ్లాలంటే కెమిస్ట్రీ స్టూడెంట్స్‌కు కాలేజీల్లో ల్యాబొరేటరీలు అత్యవసరం. ప్రాక్టికల్స్‌లో ఉత్తీర్ణులు కావాలంటే ల్యాబ్స్‌లో ప్రయోగాలు చేసి తీరాల్సిందే. ఆళ్లగడ్డ ప్రభుత్వ కాలేజీలో మాత్రం అలాంటి సౌకర్యమే లేదు. అసలు ల్యాబొరేటరీలే లేవు. అయినా స్టూడెంట్స్ మాత్రం ప్రతి సంవత్సరం ప్రమోట్ అవుతూనే వస్తోన్నారు. ఇదెలా సాధ్యం?..అని ప్రశ్నించారు. ఆమె సంధించిన ఈ ప్రశ్న- ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దుమారం రేపుతోంది. చర్చనీయాంశమైంది. తన నియోజకవర్గానికి డిగ్రీ కాలేజీని మంజూరు చేయించుకున్నానంటూ వైసీపీ మాజీ శాసన సభ్యుడు గొప్పలు చెప్పుకొన్నప్పటికీ ఉపయోగం ఏముందని అఖిలప్రియ ప్రశ్నించారు. జానీ మాస్టర్ వివాదంపై ఆయన భార్య తొలి రియాక్షన్ వందేళ్ల కిందట కట్టిన ఓ పాత భవనంలో జూనియర్ కాలేజీ కొనసాగుతోందని, అది కూడా ఓ మహిళ దీన్ని ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. తన నియోజకవర్గంలో కూడా డిగ్రీ కాలేజీ ఉందని ఏదో చెప్పుకోవడానికే తప్ప ఎలాంటి మౌలిక సదుపాయాలను కూడా మాజీ వైసీపీ ఎమ్మెల్యే కల్పించలేకపోయారని అఖిలప్రియ విమర్శించారు. ఈ కాలేజీకి కొత్త బిల్డింగ్ లేదు. సరైన మౌలిక సదుపాయాలు గానీ, వాష్ రూమ్స్ గానీ లేవు. బోధన సిబ్బంది కాదుకదా కనీసం స్వీపర్ కూడా లేదు. స్టూడెంట్సే తమ తరగతి గదులను తామే శుభ్రం చేసుకుంటారు. వర్షం వస్తే విద్యార్థులు తడిచి ముద్ద కావాల్సిందే. క్లాస్ రూమ్స్ అన్నీ కూడా చూరుకారుతుంటాయి.. అని అఖిలప్రియా వివరించారు. క్యాంపస్ అంతా కూడా ఓ భూత్ బంగ్లాలా కనిపిస్తుంటుందని ఆమె ఆరోపించారు. అలాంటి పాత భవనంలో స్టూడెంట్స్‌ను చేర్పించడం వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్‌లాగే తన వద్ద కూడా ఓ రెడ్ బుక్ ఉందని. తనను రాజకీయంగా ఇబ్బందులు పెట్టినవారి పేర్లు వందకు పైగా అందులో ఉన్నాయంటూ గతంలో చేసిన హెచ్చరికలపై అఖిల ప్రియా స్పందించారు. జానీ మాస్టర్‌కు షాకిచ్చిన సినీ ఇండస్ట్రీ రాజకీయ కక్షతో, చట్ట విరుద్ధంగా తనపై కేసులు బనాయించిన వాళ్లకే ఈ రెడ్ బుక్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఏ తప్పూ చేయని వాళ్లు ఈ రెడ్ బుక్‌ను చూసి భయపడాల్సిన పని లేదని వ్యాఖ్యానించారు. తమ బిగ్ బాస్‌ను సంతోష పెట్టడానికి చట్టాన్ని ఉల్లంఘించిన వారందరూ శిక్ష తప్పదని పునరుద్ఘాటించారు.

## క్యాపిటల్‌గా ఏపీ

ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు. ఆంధ్రాలో జే బ్రాండ్ లిక్కర్ కు చెక్, సీఎంతో మంత్రి వర్గం ఉప సంఘం చర్చలు రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలను అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్ ను కేరాఫ్ అడ్రెస్ గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విధానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి, ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ-సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువ చేసి, క్షేత్రస్థాయిలో ఇంధన భద్రత పెంచుతామని వివరించారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై తేల్చేసిన పురందేశ్వరి..!



ఏపీకి కీలకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం త్వరలో ప్రైవేటీకరించనుందన్న వార్తలు కార్మికులు, ఉద్యోగుల్ని కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా గత కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో వారు విధులు బహిష్కరించి రోడ్లపైకి వస్తున్నారు. ప్లాంట్ పనిచేసేందుకు అవసరమైన ముడి సరుకు కొరత తీవ్రమవుతుండటం, మరోవైపు ఉద్యోగులను ప్రొబేషన్ పై ఇతర సంస్థలకు పంపడం చూస్తుంటే ప్రైవేటీకరణ తప్పదనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఇవాళ రాజమండ్రిలో స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ధ్వంసం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదని ఆమె తేల్చిచెప్పారు. స్టీల్ ప్లాంట్ ని కాపాడాలనే ఆలోచనే కానీ, లాభాల్లోకి తీసుకురావాలనే ఆలోచనే కానీ, ధ్వంసం చేసే ఆలోచన కేంద్రానికి లేదన్నారు. ఇప్పటికే కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంట్ కు వచ్చి పరిశీలించి సానుకూలంగా స్పందించారని గుర్తుచేశారు. అయితే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగబోదన్న హామీ మాత్రం పురందేశ్వరి ఇవ్వలేదు. కేవలం స్టీల్ ప్లాంట్ కాపాడి, లాభాల్లోకి తెస్తామని మాత్రమే చెప్పారు. గతంలో కేంద్రం కూడా పలుమార్లు ఇదే విషయం చెప్పింది. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడం ద్వారా అది పూర్తిగా మునిగిపోకుండా చూస్తామని మాత్రమే కేంద్రం గతంలో పార్లమెంట్ లోనూ వెల్లడించింది. దీంతో స్టీల్ ప్లాంట్ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై కూటమి పార్టీల్లోనూ టెన్షన్ పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

## విశాఖ స్టీల్ పై దొంగ ఉద్యమాలు

### జనసేన నేత ఫైర్

### చంద్రబాబును నిలదీయాలని సూచన...!



విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :

ఏపీలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తీవ్ర కలకలం రేపుతోంది. కొన్ని రోజులుగా ముడిసరుకు కొరత ఏర్పడటం, చివరికి అది ప్లాంట్ మూసివేతకు దారి తీస్తున్న నేపథ్యంలో కూటమి సర్కార్ పై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తమపై ఒత్తిడి పెంచుతున్న కార్మిక నేతలపై ఇవాళ జనసేన పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో కార్మిక నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ఎలా అమ్మేయాలని కార్మిక సంఘం నేతలు చూస్తున్నారని బొలిశెట్టి సత్య ఆరోపించారు. ఎవరో ఒకరు తప్ప మిగతా కార్మిక నేతలంతా తప్పు చేస్తున్నారన్నారు. అప్పట్లో ప్రైవేటీకరణ విషయం తెలియగానే పవన్ ఢిల్లీ వెళ్లి అమిత్ షాను కలిశారు. ఇది సెంటిమెంట్ తో ఏర్పాటైందని తెలిపారు. అప్పట్లో స్టీల్ ప్లాంట్ కోసం ఎవరూ ఉద్యమాలు మొదలుపెట్టలేదని, పవన్ ఢిల్లీ వెళ్లారని తెలియగానే కార్మిక నేతలు దుకాణాలు తెరిశారని గుర్తుచేసారు. హీరోయిన్ కోసం కొట్టుకున్న ఇద్దరు హీరోలు ఉక్కు నిర్వాసితుల్ని పక్కకు తోసేసి వీళ్లే ఉద్యమాలు మొదలుపెట్టారు. తప్పుడు ఉద్యమాలు చేసి అవి నీరుగారిపోతున్న సమయంలో పవన్ మళ్లీ ఎంట్రీ ఇచ్చారని బొలిశెట్టి సత్య ఆరోపించారు. దొంగ ఉద్యమాలు సరిగా జరగడం లేదని మళ్లీ పవన్ ఢిల్లీ వెళ్లేందుకు అఖిలపక్షం వేయాలని కోరారన్నారు. సాయిరెడ్డి విశాఖలో పాదయాత్రలు చేస్తూ కాలం గడిపేశారని, పవన్ నిరాహారదీక్ష చేసినా కార్మిక నేతలు ముందుకు రాలేదని గుర్తుచేశారు. కావాల్సిన నాటకాలు ఆడి, జగన్, విజయసాయిరెడ్డి ప్రైవేటీకరణకు సాయం చేశారని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదన్నారు. ఢిల్లీకి వెళ్లింది లేదని, కేంద్రంపై ఒత్తిడి పెంచలేదని బొలిశెట్టి సత్య విమర్శించారు. కానీ అప్పట్లో వీరంతా జగన్ ను నిలదీయలేదని కార్మిక సంఘం నేతల తీరును ఆక్షేపించారు. ఇప్పుడు సాయిరెడ్డి మేం ఉన్నంతకాలం ఆపానని చెప్తున్నారని, బొత్స మేం ఆపాం, మీరు ఆపాలని చెప్తున్నారని సత్య విమర్శించారు. అప్పట్లో వీరంతా అఖిలపక్షం వేయాలని అడగలేదని, సాయిరెడ్డి సహా మిగతా రెడ్లు, అంబటి, రోజా వంటి వారందరినీ ఇదే అడుగుతున్నామన్నారు. కార్మిక నేతలు ఇప్పుడు పవన్ ను కలవాలని భావిస్తున్నారని, గతంలో ఎందుకు రాలేదని ఇప్పుడు వీళ్లని అడగాలన్నారు. ఇప్పటికైనా అఖిలపక్షం ఏర్పాటు చేసి కార్మిక నేతలు సహా అందరినీ ఢిల్లీ తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఇప్పుడు చంద్రబాబును అఖిలపక్షం కోసం కార్మిక నేతలు నిలదీయాలని బొలిశెట్టి సత్య సూచించారు.

## నష్టం లేదు

ప్పటి నుంచి ఆయన తన అసంతృప్తిని బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన సమయంలోనే బాలినేని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అయితే జగన్ బుజ్జగించడంతో బాలినేని వెనక్కి తగ్గారు. ఎన్నికల సమయంలో కూడా బాలినేని పార్టీని చాలా ఇబ్బంది పెట్టారు. తాను పోటీ చేయనని, మాగుంటకు ఎంపీ టికెట్ ఇవ్వాలని, జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబడటం వంటి కార్యక్రమాలతో పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టారాయన. ఒకనొక సమయంలో ఆయన పార్టీ మారడానికి సైతం సిద్ధపడ్డారు. ఇక ఇలాగో గత ఎన్నికల్లో పోటీ చేశారాయాన. ఎన్నికల్లో తనతో పాటు, పార్టీ కూడా ఓడిపోవడంతో తన విమర్శలకు మరింత పదును పెట్టారు. ఫలితాల తర్వాత నుంచి బాలినేనిలో శైలి పూర్తిగా మారిపోయింది. ఎన్నికల ఫలితాల అనంతరం తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఒక దశలో ఆయన జనసేన పార్టీలో చేరబోతున్నారనే ప్రచారం గట్టిగానే జరిగింది. ఇక అనేక సందర్భాల్లో ఆయన వైసీపీని వీడి మరో పార్టీలో చేరుతున్నారనే లీకుల సైతం ఇచ్చారు. ఇది పార్టీకి ఇబ్బందికరంగా మారింది. హీరో, నిర్మాత కొంప ముంచిన సినిమా, కురుక్షేత్ర శాపంగా మారిందా ?, ఏం జరిగింది ? ఆ లీకులు వచ్చినప్పుడల్లా వైసీపీ కీలక నేతలు రంగంలోకి దిగి బాలినేనిని బుజ్జగించే ప్రయత్నం చేశారు .జగన్ సైతం బాలినేనిని తను వద్దకు పిలిచి సర్ది చెప్పారు. అయినా బాలినేని మాత్రం ఇంకా అసంతృప్తితోనే ఉన్నట్లుగా వ్యవహరిస్తూనే వస్తున్నారు. దీంతో జగన్ సైతం బాలినేని విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారట. ఈ క్రమంలోని పార్టీలో ఆయన క్రమశిక్షణగా ఉంటే సరే, లేకపోతే పార్టీని వీడి వెళ్లినా నష్టం లేదనే అభిప్రాయంతో జగన్ ఉన్నారట. ఇకపై ఆయనను బుజ్జగించకూడదు అనే నిర్ణయానికి జగన్ వచ్చారట. ఇక బాలినేని వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోకూడదని, ఆయనకు ఇష్టమైతే పార్టీలో ఉంటారు లేదంటే వెళ్ళిపోతారనే అభిప్రాయంతో జగన్ ఉన్నారని తెలుస్తోంది. మొత్తానికి బాలినేని వ్యవహారాన్ని జగన్ లైట్ తీసుకున్నట్టే కనిపిస్తోంది.

## ఇళ్ల స్థలాలు..!


బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అర్హులైన పేదలను గుర్తించాలన్నారు. అక్టోబర్ 2 న కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభిస్తారని పొంగులేటి చెప్పారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే.. పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులు కూడా ఇస్తామని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాలను సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు పంపిణీ చేశారు. 1100 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చారు. పవన్ కళ్యాణ్ అరుదైన ఫీట్- ప్రపంచ రికార్డు సర్టిఫికెట్ ..! ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారిలో సీఎం రేవంత్ రెడ్డి పీఆర్‌ఓ అయోధ్య రెడ్డి కూడా ఉన్నారు. ఈ సొసైటీలోని జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు ఏళ్ల తరబడి కోర్టులో ఉండగా రేవంత్ ప్రభుత్వం వచ్చాక ఈ సమస్య తీరిపోయింది. అయితే అక్రిడెషన్ ఉన్నవారికి మాత్రమే ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు. డిజిటల్ మీడియాలో పని చేసేవారికి అక్రిడేషన్ ఇవ్వడం లేదు. దీంతో డిజిటల్ మీడియాలో పని చేసే జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. డిజిటల్ మీడియాలో పని చేసే జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్ ఉంది. చిన్న చిన్న యూట్యూబర్లు కూడా తాము జర్నలిస్టులమని చెప్పుకుంటున్నారు. అయితే ఒక సంస్థ ఉండి.. అందులో 20కి పైగా మంది పని చేస్తూ.. వారికి పీఎఫ్ ఖాతా ఉంటే.. ఆ సంస్థ జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలని కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా లేదా చూడాలి.

# ఎడిటర్ వాయిస్

## 'పంజరంలో చిలుక'


ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ సందర్భంగా కేంద్ర నేర పరిశోధన సంస్థ (సిబిఐ)పై కేంద్ర ప్రభుత్వ రాజకీయ ప్రభావం మరో మారు చర్చకొచ్చింది. శుక్రవారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసే ఉత్తర్వుల్లో దేశ సర్వోన్నత న్యాయస్థానం సిబిఐనుద్దేశించి వెలిబుచ్చిన ఆగ్రహం దిగజారిన ఆ సంస్థ పనితీరును తెలియజేస్తుంది. ప్రతిపక్ష నేతలపై రాజకీయ కక్షతో మోడీ ప్రభుత్వం సిబిఐ, ఇ.డి వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోందని ఆందోళన చెందుతుంటే, వాటిని ప్రత్యర్థి పార్టీల రాజకీయ ఆరోపణలుగా బిజెపి తోసిపుచ్చింది. స్వయాన సుప్రీం కోర్టే ఆ మాటంటుంటే బిజెపి ఏం సమాధానం చెబుతుంది? దేశంలోనే సిబిఐ అనేది అత్యున్నత నేర పరిశోధన సంస్థ అని, అలాంటి సంస్థ మిగతా సంస్థల కంటే అత్యున్నతంగా వ్యవహరించాల్సి ఉంటుందని సుప్రీం సిబిఐకి గడ్డి పెట్టడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. ఎందుకంటే, కేంద్రంలో బిజెపి వచ్చాక సిబిఐ పరిశోధిస్తున్న కేసులు, ప్రతిపక్ష నేతల అక్రమ నిర్బంధాలతో సిబిఐ కేంద్ర ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో పని చేస్తోందని ఎవరికైనా అర్థమవుతుంది. అందుకే పంజరంలో బంధింపబడిన చిలుక అనే భావన కలగకుండా చూసుకోవాలని సుప్రీం సిబిఐకి తలంటింది. కేజ్రీవాల్ కేసునే చూసుకుంటే ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అవకతవకలు జరిగాయని, అక్రమంగా డబ్బులు చేతులు మారాయన్న అభియోగాలపై మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. ఆ నాటి నుంచి ఆరు నెలలుగా ఆయన జైలులోనే ఉన్నారు. ఎన్నికల ప్రచారం కోసం మధ్యలో మూడు వారాల మధ్యంతర బెయిల్ వచ్చింది. కాగా ఇ.డి కేసులో సుప్రీం నుంచి బెయిల్ మంజూరైన సమయాన, కస్టడీలో ఉండగానే జూన్ 26న కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది. కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు రాకూడదన్న మోడీ ప్రభుత్వ లక్ష్యానికనుగుణంగా సిబిఐ పని చేసిందని తెలుస్తూనే ఉంది. అందుకే, గతంలో ఈ న్యాయస్థానం సిబిఐని పంజరంలో చిలుకతో పోల్చిందని గుర్తు చేస్తూ, అటువంటి భావనలు కలగకుండా చూసుకోవాలని సిబిఐకి సుప్రీం జడ్జి భుయన్ మొట్టికాయలు వేయాల్సి వచ్చింది. ఎలాంటి విచారణ లేకుండా ఒక వ్యక్తిని జైలులో ఉంచడం స్వేచ్ఛను హరించడమేనని ధర్మాసనంలోని మరో జడ్జి సూర్యకాంత్ పేర్కొనడం మానవ హక్కులను చిదిమేస్తున్న సిబిఐకి, ఆ సంస్థను నడిపిస్తున్న మోడీ సర్కారుకు చెంపపెట్టు.

ఒకప్పుడు సిబిఐ అంటే ఎంతటి క్లిష్టమైన కేసులనైనా ఛేదిస్తుందని, బాధితులకు న్యాయం జరుగుతుందని విశ్వాసం ఉండేది. రాను రాను సిబిఐపై రాజకీయ ప్రేరేపితం ఎక్కువ కావడంతో ఆ సంస్థపై అపనమ్మకం గూడు కట్టుకుంటోంది. కేంద్రంలో బిజెపి వాచ్చాక ఈ పదేళ్లల్లో సిబిఐ విశ్వసనీయత కోల్పోయింది. సిబిఐకి కేసు వెళ్లడమంటే అది సమాధి అవుతుందన్న పేరు సార్థకమైంది. మన రాష్ట్రంలోనే చూసుకుంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ సాగదీత పెద్ద ఉదాహరణ. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అసమర్థత వ్యూహాత్మకంగానే కనిపిస్తోంది. అంతర్వేది రథం దగ్ధం కేసు ఏమైందో తెలీదు. గతంలో టిడిపి నేత కోడెల శివప్రసాద్ ఇంటిలో బాంబు పేలుడు, పరిటాల రవి హత్య, మధ్యప్రదేశ్‌లో వ్యాపం కుంభకోణం వంటి వాటిని చూస్తే సిబిఐ నిబద్ధత ప్రశ్నార్థకంగానే కనిపిస్తుంది. సిబిఐ కేసుల విచారణ, ఛార్జిషీట్ల దాఖలు, అసలైన నిందితులకు శిక్షలు సిబిఐ పెర్ఫార్మెన్స్‌ను మసకబారుస్తున్నాయి. ఇ.డి కేసులో బెయిల్ ఇస్తూ సుప్రీం ధర్మాసనం కేజ్రీవాల్ సి.ఎం కార్యాలయానికి, సెక్రటేరియట్‌కు వెళ్లకూడదని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయకూడదని షరతులు విధించింది. సిబిఐ కేసులో బెయిల్ మంజూరు చేసిన మరో ధర్మాసనం ఆ షరతుల జోలికి వెళ్లకుండా వాటినే కొనసాగించింది. రాజ్యాంగబద్ధంగా ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికి, దాని అధినేత విధుల నిర్వహణకు కోర్టు షరతులు భంగం కలిగిస్తాయి. ఈ విషయంపై కోర్టు ఉత్తర్వులు ప్రజాస్వామ్యవాదులకు అసంతృప్తి కలిగిస్తాయి. సుప్రీం ఆగ్రహంతోనైనా సిబిఐ తన స్వతంత్రతను నిలుపుకోవాలి. మోడీ ప్రభుత్వం సైతం సిబిఐని రాజకీయ కక్షలకు ఉపయోగించుకోవడం మానుకోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మణిపూర్ బాధ్యతలకు కేంద్రం తిలోదకాలు




మణిపూర్‌లో జాతి ఘర్షణలు ప్రజ్వరిల్లి ఇప్పటికి 16 నెలలు గడచిపోయాయి. వీటిలో 250 మందికి పైగా మరణించగా మరి ఎంతోమంది హింసాకాండలో గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా బతుకుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణకు దారి తీసిన మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనాయి. పరిస్థితి మరింత దిగజారి జాతి విభజన మరింత తీవ్రం కావడానికి దారి తీశాయి. కేవలం కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మెయితీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60,000 మంది కేంద్ర పోలీసు బలగాలు పనికి వస్తున్నాయి. గత 15 రోజుల్లో పరిస్థితి గణనీయంగా దిగజారింది. పశ్చిమ జిల్లాలో మెయితీలు ప్రధానంగా వుండే ప్రాంతం కౌట్రక్‌లో సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇద్దరు వ్యక్తులు చంపివేయబడగా డ్రోన్ దాడిలో తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక కొందరు కుకీ తీవ్రవాదులు ఉన్నారని సందేహాలున్నాయి. అలాగే మరో ప్రాంతంలో ఒక రాకెట్ దాడి కూడా జరిగింది. సెప్టెంబర్ ఆరున జిరిబాం జిల్లాలో ముగ్గురు సాయుధ తీవ్రవాదులతో సహా ఐదుగురు చంపబడ్డారు. రెండు రోజుల తర్వాత పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని మెయితీ ప్రాంతం దాటి మధ్యంతర ప్రదేశంలోకి ప్రవేశించినందుకు కుకీ మూలాలు గల ఒక మాజీ సైనిక ఉద్యోగిని కొట్టి చంపారు. వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేదు. తాజాగా ఈ హింసా ప్రజ్వలన తర్వాత ఇంఫాల్ తదితర జిల్లాల్లో తీవ్ర స్థాయిలో విద్యార్థుల నిరసనలకు కారణమైంది. భద్రత సలహాదారును, డిజిపి ని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. కుకీ తీవ్రవాదులతో ఆపరేషన్ నిలుపుదల ఒప్పందాన్ని (ఎఒఒ) రద్దు చేయాలనే ఉమ్మడి కమాండ్ కంట్రోల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని వారు కోరుతున్నారు. పోలీసులతో ఘర్షణలు ఇంఫాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్, మొబైల్ డేటా కూడా నిలిపివేయ బడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు, అలాగే చీలికల మధ్య శాంతిని కాపాడటానికి భద్రత బలగాలపై అతిగా ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఒక అనివార్యమైన స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను, ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతున్నాయి. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబడుతున్నాయనే ఆందోళన మరింత పెరిగింది. ఇది జాతీయ భద్రతకు ముప్పు అవుతుంది. కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలనే డిమాండ్ ముఖ్యమంత్రి ఎన్.బిరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు మొదలవవచ్చు. తిరుగుబాటును అణచివేయటానికి సైన్యాన్ని మొహరించే పరిస్థితీ రావచ్చు. మెయితీ తెగ వారికి గిరిజన ఎస్టీ ప్రతిపత్తి కల్పించాలనే కోర్కెతో మొదలైన ఆందోళన, దానికి కుకీ–జో తెగల వారి నుంచి వచ్చిన ప్రతికూల స్పందన, ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ పాక్షిక పాత్ర వహించడం వల్ల మరింత తీవ్రతరమైంది. ఆయన కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహిస్తున్నారు. ఇటీవలనే బయిటకు వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి మాట్లాడుతున్నట్టు పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉన్నట్లు ఆ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. బిరేన్ సింగ్ ముఖ్యమంత్రిగా నిష్పాక్షిక వైఖరి అనుసరించకపోవటమే సమస్యకు మూల కారణం.

కేంద్రం, బిజెపి బాధ్యతా రాహిత్యం

మోడీ ప్రభుత్వం, బిజెపి కేంద్ర నాయకత్వం%ో% ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా అతన్నే పదవిలో కొనసాగిస్తున్నారు. రాజకీయ స్థాయిలో చూస్తే బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్ లు మెయితీ తీవ్రవాద జాతిదురభి మానానికి మరింత ఆజ్యం పోయడానికే పాల్పడుతున్నాయి. ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబా ను రాజ్యసభ సభ్యుడిని చేయటమే ఇందుకు నిదర్శనం. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభన అన్ని తరగతుల వారిలోనూ తీవ్రవాదాన్ని మరింత బలోపేతం చేయడానికి కారణమైంది. ప్రధాని నరేంద్ర మోడీ గత 16 నెలల్లో ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదంటే మణిపూర్ పట్ల కేంద్ర బాధ్యతను విస్మరించటం ద్వారా మరింత పచ్చిగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగాలి. ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభించటం జరగాలి. శాంతియుత సాధారణ పరిస్థితులను సృష్టించే వాతావరణం కావాలి. అన్ని జాతుల, పౌరుల హక్కులు రక్షించబడాలి. మణిపూర్‌లో ఈ రోగగ్రస్త భాగాన్ని శస్త్ర చికిత్సతో దేహం నుంచి తొలగించకపోతే అది మొత్తం ఈశాన్య భారతంలోనే చాలా తీవ్రమైన పర్యవసానాలకు దారితీస్తుంది.

## అమలాపురం మంత్రి ఎమ్.పి, ఎమ్ఎల్ఏ.లకి ఘన సన్మానం

### సన్మానం చేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్








**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్** : డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధూర్ అమలాపురం ఎమ్ ఎల్ ఎ అయితాబత్తుల ఆనందరావు లకి ఘన సన్మానం చేశారు ఈ కార్య క్రమంలో ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఇంకా కిరాణా వర్తక సంఘ సభ్యులు అమలాపురం లో ఉన్నటువంటి అన్ని వర్తక సంఘం ప్రెసిడెంట్ లు వైస్ ప్రెసిడెంటు లు కార్య దర్శులు మెంబర్లు అందరూ పాల్గొని లీడర్స్ ను ఘనంగా సన్మానించారు

## ఉండేశ్వరపురం గ్రామ పెద్దలు గ్రామస్తుల సహకారంతో
## వరద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ






**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణాజిల్లా విజయవాడ పరిసర ప్రాంతాలు అతాకుతలమై జనజీవనము అస్తవ్యస్తమైనది. వారు పడుతున్న ఇబ్బందులు గమనించి అనేకమంది బాధితులకు సహాయం అందిస్తున్న వారి స్ఫూర్తితో మన వంతు సహాయం అందించాలి అని ఏఎన్ఎం పద్మ, ఆశా విజయ, వి. రాణి, కుమారి ఉండే శ్వరపురం గ్రామ పెద్దలు, గ్రామస్తులకు తెలియజేయగా వారిచ్చిన సహాయాన్ని తీసుకొని విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఎం ఎల్ హెచ్ వో మౌనిక, ఏఎన్ఎం పద్మ, ఆశ కార్యకర్త డి.విజయ, గిరిబాబు, ఉప్పాడ రమేష్ కలిసి 60 కుటుంబాల వారికి నిత్యవసర వస్తువులు అందించారు.

## 17న నెలల వేతనాన్ని చెల్లించాలని లాలాచెరువు
## ఆర్డబ్ల్యూ ఎస్ ఈఈ ఆఫీసు ఎదుట సత్యసాయి కార్మికుల ధర్నా




**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** 17 నెలలుగా జీతాలు లేక వస్తువులు ఉన్న మా గోడు వినే వారు కరువయ్యారని సత్యసాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాల చెరువు ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ ఆఫీసు ఎదుట యూనియన్ ప్రెసిడెంట్ వీరబాబు జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాకు ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వర్గీయ సత్యసాయి నెలకొల్పిన మంచినీటి పథకం దాహార్తి తీరడానికి పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి జీతాలు చెల్లించక వారి బ్రతుకులు రోడ్డున పడే పరిస్థితి నెలకొన్నాయి .17 నెలలుగా జీతాలు లేక కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని అందు చేతనే ధర్నా నిర్వహించవలసి వచ్చిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నాకి కూడా స్పందించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్టమూరు వీరబాబు తెలిపారు.


## వరద బాధితులకు పెందుర్తి ద్వారా
## 35 లక్షల చెక్కు లోకేష్‌కు అందజేత



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** హైదరాబాదు ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో పెందుర్తి అభిరామ్ ఆధ్వర్యంలో 35 లక్షల రూపాయల చెక్కును వరద బాధితులు సహాయార్థం టిడిపి జాతీయ కార్యదర్శి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. మలేసియాలో ఉంటున్న ప్రి యూనిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ పెందుర్తి అభిరామ్ కి అత్యంత సన్నిహితులు. వరద బాధితులకు సహాయం నిమిత్తం 35 లక్షలు రూపాయలు నారా లోకేష్ కి సియం రిలీఫ్ ఫండ్ పేరుతో చెక్కును అందించారు. లోకేష్ అభిరామ్, అనిల్ కుమార్ లతో కొంతసేపు ముచ్చటించారు.ప్రస్తుత రాజానగరం నియోజకవర్గ వివరాలు మాట్లాడారు.అనంతరం లోకేష్ తో కలిసి విజయవాడ వెళ్ళారు.

## ముందస్తు జాగ్రత్తలపై వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

### పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్యం అందించాలి : ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఇంటింటా వైరల్ ఫీవర్ బాధితులు గ్రామాల్లో పీహెచ్ సీలు రక్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రిలలో దాదాపు రోజుకు వేలల్లో ఓ పి లు.వీరిలో జ్వర పీడితులే ఎక్కువ పేదల ఆరోగ్యం పరి రక్షణ వైద్యులు తమ భాధ్యతగా గుర్తించాలి. చేతికి వేసుకునే సూది మొదలు డెంగ్యూ రోగికి చేసే ఇంజక్షన్ వరకు నిర్దేశించిన ధర మేరకే రోగికి అందుబాటులో ఉంచాలి. ఈ దిశగా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలి. డెంగ్యూ.చికెన్ గున్యా రోగులకు ప్లేట్లెట్ పేరుతో వైద్య ఖర్చులు తడిపి మోపుడు అవుతున్నాయి. ప్లేట్లెట్ తగ్గుదల,జ్వరం మాటున భారీ బిజినెస్ జరుగుతోంది అవసరం లేకున్నా అన్ని రకాల టెస్టులు చేపించాల్సిందే అనడం సామాన్యునిపై భారం మోపడమే చిన్న చిన్న జ్వరాలుకు కూడా 30-40 వేల రూపాయల వరకు బిల్లు కట్టాలంటే పేదలు అప్పులు పాలవుతున్నారు.డి యం హెచ్ ఓ విభాగం వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అన్ని రకాల టెస్టు,రేట్లు మెడికల్ చార్జీల రేట్లు నోటీస్ బోర్డుల్లో పెట్టించాలి. మెడికల్ ల్యాబ్ పనితీరుపై పర్యవేక్షణ ఉండాలి.ఒక్కోలాబ్‌లో ఒక్కో రీతిన రిజల్ట్ ఉండకుండా ల్యాబ్ రిపోర్ట్స్‌పై పరిశీలన చేయాలి.ముందస్తు జాగ్రత్తలపై వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి. సామాన్యులకు ముందుగానే ప్లేట్లెట్టులు ఏ విధంగా పెంచుకోవచ్చో సూచనలు అందించాలి.బొప్పాయి జ్యూస్‌తో పాటు దానిమ్మ,బత్తాయి జ్యూస్ కూడా తగు మోతాదు లో త్రాగడం వలన కలిగే లాభాలు,ఆర్ ఎల్ మరియూ డి యన్ యస్ లు తీసుకోవడం పై సూచనలు ఇవ్వాలి.ఈ ప్లేట్లెట్స్ అనేవి జ్వరాలు వస్తే ఆటోమేటిక్ గా తగ్గడం,పెరగడం అనే దానిపై అవగాహన కలిగించాలి. జ్వరపేడితులను ఆదుకోండి. పేదలపై భారం తగ్గించండి అని ముత్యాల బాబ్జి డిమాండ్ చేశారు.

## శక్తివంతమైన నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ

### టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్** : ప్రపంచంలో నే శక్తివంతమైన నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం అన్నారు. రావులపాలెం సెంటర్లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యన్ డి ఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.ముందుగా ఆకుల,పాలూరి కేక్ కట్ చేసి మోడీ కి శు భాకాంక్షలు తెలియ చేశారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ ఈ రోజు మోడీ మూడవసారి ప్రధానమంత్రి అవ్వడం ఆయన దేశానికి అందించిన సుపరిపాలనే కారణం అని దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది అంటే దానికి కారణం అవినీతి రహిత పాలన అందిస్తున్న మోడీ నే కారణం అని మోడీ మన దేశానికే కాక ప్రపంచం మొత్తానికి అతని అవసరం ఉంది అని ప్రపంచ దేశాలు భావించి అయిన పర్యటన నలకు బ్రమ్మరధం పడుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో కూడా యన్ డి ఎ కూటమి అధికారం లో ఉంది కాబట్టి మోడీ ఆంధ్ర అభివృద్ధి కోసం కూడా నిధులు కేటాయించడం శు భపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల రాము,నందం సత్యనారాయణ,కంకటల నాని,కొవ్వూరి సీతారమిరెడ్డి, పసుపులేటి రాధా కృష్ణా, అంబటి కిషోర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ సెప్టెంబర్/18/2024




www.viswamvoice.com



### ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ

## జన్మదిన వేడుకలు

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా అగ్రరాజ్యంగా ఎదుగుతుందని పలువురు పేర్కొన్నారు. స్థానిక మండల శాఖ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు రాయవరం మండలం సోమేశ్వరం గ్రామంలో నిర్వహించారు. బిజెపి రాయవరం మండల శాఖ అధ్యక్షుడు శాకా దుర్గా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా అగ్రరాజ్యంగా ఎదుగుతోందన్నారు. బలమైన నాయకుడి సారథ్యంలో దేశం పురోగతి సాధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లొల్ల గ్రామసర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరాల రాంబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చీరట్ల సుబ్బారావు, నిమ్మకాయల సాయిరాం ప్రసాద్, ముప్పాటి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని

## పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలో ఎంపీడీవో కె. నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఎంపీపీ నౌడు వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. విస్తరిణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ పక్షం రోజుల్లో చెత్త కుప్పలు తొలగించుట, ఇంటింటికి పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై ప్రభుత్వ ఆశయాన్ని వివరించారు. తొలుతగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం నుండి గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత మార్కెట్ సెంటర్‌లో మానవహారం నిర్మించి, కార్యక్రమంలో పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు, తాడి రామచంద్రారెడ్డి, తదితర ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్పంచులు స్వచ్ఛత రహి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు, పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయానికి సొంత డబ్బుతో నూతన భవనం నిర్మించి ఇచ్చిన నాళం కుటుంబం

### దాతృత్వం చాటుకున్న నాళం కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామని వికలాంగులు కృతజ్ఞతలు





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** అద్దె భవనంలో నిర్వహిస్తున్న అమ్మ వికలాంగుల, అనాధల ఆశ్రమ సొసైటీ కి రూ 30 లక్షల వ్యయంతో తమ తండ్రి గారైన నాళం జగ్గారావు,తల్లి చంద్రమతి పేరు మీదుగా నూతన భవనం నిర్మించి భవనానికి సంబంధించిన తాళాలను ఆశ్రమ నిర్వాహకుడు చిట్టిబాబుకు అందజేసి నాళం వారి కుటుంబం సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్ నామవరం,డి బ్లాక్, చాపల మార్కెట్ సమీపంలో గత 8 సంవత్సరాల కాలంగా అమ్మ అంధ, వికలాంగుల అనాధల ఆశ్రమ సొసైటీని ప్రెసిడెంట్ చిట్టి బాబు,వైస్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి, సెక్రెటరీ దుర్గాప్రసాద్ లు అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. 40 మంది వికలాంగులు ఉండే ఈ ఆశ్రమం ను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిర్వహణ కొనసాగిస్తున్నారు. అనాధ శరణాలయం నిర్వహణ భారంగా మారిందని తెలుసుకున్న నాళంవారి కుటుంబ సభ్యులు నాళం మధుసూదన్, రాఘవరావు, భాస్కర రావు, జగన్మోహన్ రావులు తమ దాతృత్వంతో 30 లక్షల విలువ గల భవనాన్ని నూతనంగా నిర్మించి అనాధ శరణాలయానికి మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా అనాధ వికలాంగుల శరణాలయం నిర్వాహకుడు చిట్టిబాబు మాట్లాడుతూ అమ్మ అంధ, వికలాంగుల అనాధల ఆశ్రమ సొసైటీని గత కొన్ని సంవత్సరాలుగా నిర్వాహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల అద్దె పదివేల రూపాయలు చెల్లించడం తోపాటు మందుల భోజన నివాస వసతి భారంగా మారిందని అన్నారు. రేకుల షెడ్డులో అనాధ శరణాల నిర్వహించడం వలన వర్షాకాలంలో వర్షం నీరు గదుల్లోకి చేరి వికలాంగులు ఇబ్బంది పడే వారిని తెలిపారు.

ఈ విషయాన్ని బాదం లక్ష్మి కుమార్ ( జై బాబా) ద్వారా తెలుసుకున్న నాళం కుటుంబ సభ్యులు సహృదయంతో 30 లక్షల వ్యయంతో స్థలం కొని ఆ స్థలంలో నూతన భవనం నిర్మించారని ఆనందం వ్యక్తం చేశారు. 40 మంది వికలాంగులకు భవనం నిర్మించి ఇవ్వడం ద్వారా నాళం కుటుంబ సభ్యులు తమ మంచితనాన్ని దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా అనాధ శరణాలయం భవనం దాతలు నాళం వెంకట సుబ్రహ్మణ్యం, నాళం మధుసూదన రావు, రవీంద్ర, రాఘవరావు, భాస్కరరావు, జగన్మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ తమ తండ్రిగారు నాళం జగ్గారావు, చంద్రమతి పేరు మీదుగా రూ 30 లక్షల వ్యయంతో అనాధ శరణాలయం నిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు. అనాధ శరణాలయం నిర్వహణ భారంగా మారింది తెలుసుకున్నతాము తమ సొంత ఖర్చులతో నూతన భవనం నిర్మించామని పేర్కొ న్నారు. ఈ భవనం వికలాంగులకు ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు చిట్టిబాబు మాట్లాడుతూ నాలం వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 40 మంది వికలాంగులకు ఈ నూతన భవనం నిర్మించి ఇవ్వడం ద్వారా వారికి ఆశ్రమం కల్పించారు అని కొనియాడారు. జీవితాంతం వారికి రుణపడి ఉంటామన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ

## బాధ్యత వహించాలి



**చాగల్లు, విశ్వంవాయిస్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని చాగల్లు పశువైద్యాధికారి ముఖేష్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంగళవారం పలు ప్రాంతాల్లో మెక్కలు నాటి వారి పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు టి.రమణ మాట్లాడుతూ పల్లెల్లో కాలుష్య నియంత్రణకు స్థానిక యువత ఎక్కువగా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మొక్కల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నకూటి నాగేంద్ర బాబు, సీనియర్ మెట్లు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### నులిపురుగు నివారణకు చిన్నపిల్లలకు ఆల్బెండజోల్

## మాత్రలు తప్పనిసరిగా వేయాలి

### ఎంపీపీ నౌడు వెంకటరమణ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నులిపురుగు నివారణ కు చిన్నపిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలో ఉన్న జడ్పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వి శాంతి సునీత ఆధ్వర్యంలో నులు పురుగు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, నౌడు వెంకటరమణ, ఎండిఓ కే నరేంద్ర రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నులిపురుగు నివారణ కు చిన్నపిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలి అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఏ .సరోజిని మాట్లాడుతూ 19 ఏళ్లలోపు చిన్నారుల్లో నులిపురుగు ఉంటే ఆకలి మందగించడం, ఎదుగుదల లేకపోవడం, తరచూ విరోచనాలు అవ్వడం జరుగుతాయన్నారు .ఒక్కొక్కసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందన్నారు. పిల్లలు చేతులను, చేతి గోళ్ళను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోకపోతే ఆహారం కలుషితమై నులిపురుగులు సంక్రమిస్తాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల, నులిపురుగు మనిషి శరీరంలోకి వ్యాప్తి చెందుతుందన్నారు. భోజనం చేసేముందు భోజనం తర్వాత, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని నులిపురుగు నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అతిథులు చేతుల మీదుగా వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ దేవి శెట్టి కోటేశ్వరరావు, (చిన్న), ఎంఈఓ, పి. రామలక్ష్మణమూర్తి, టిడిపి నేతలు వల్లూరు శ్రీనివాస్ ఎస్కే వల్లి పి మణిదీప్, హెచ్ ఎస్ శంకర్, హెల్త్ అసిస్టెంట్ ఇమ్మానుయేల్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను, అంగన్వాడీ కేంద్రాల్లోనూ ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.

### ఈనెల 19న తెలుగు సినీ హాస్య నటుడు

## పద్మశ్రీ రేలంగి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

### మంచి మనసున్న మానవతా వాది రేలంగి ప్రముఖులు బుడ్డిగ శ్రీనివాస్, రెడ్డి రాజు గోదావరి గట్టు మంత్రి కందుల దుర్గేష్ చే ఆవిష్కరణకు ఏర్పాట్లు పూర్తి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అలనాటి తెలుగు సినీ హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి వెంకటరామయ్య కాంస్య విగ్రహాన్ని ఈ 19న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ ప్రారంభం ఆవిష్కరిస్తారు. గోదావరి గట్టున ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆరోజు ఉదయం 9:30 గంటలకు ప్రజాప్రతినిధులు, అధికారులు,పుర ప్రముఖుల సమక్షంలో మంత్రి దుర్గేశ్ విగ్రహన్ని ఆవిష్కరిస్తారని విగ్రహ నిర్మాణ కమిటీ తెలిపారు. ఆనం రోటరీ హాల్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో కమిటీ నాయకులు రెడ్డిరాజు మాట్లాడుతూ, తొలితరం తెలుగు సినీ పరిశ్రమలో ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి అగ్ర నటులతో సమానంగా హాస్యనటుడు రేలంగి కూడా సినిమా రంగంలో అన్నగా గుర్తింపు లభించిందన్నారు. తన హాస్యనట కౌసల్యంతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అటువంటి మహానుభావుని విగ్రహాన్ని దాతల సహకారంతో శ్రీగౌడ శెట్టిబలిజ శ్రీశయన ,యాత, ఈడిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోదావరి గట్టున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాలెం మండలం రావులపాడు గ్రామంలో జన్మించిన రేలంగి, ఆయన సతీమణి కూడా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన వారేనని అన్నారు. గోదావరి జిల్లాల వాసిగా సినీ రంగంలో సినీ రంగంలో ప్రసిద్ధి పొందిన అయన విగ్రహాన్ని కుల, మత, వర్గల కతీతంగా నగరంలో ఏర్పాటు చేయడమే సమచిత మని భావించామన్నారు. క్రాడాయి చైర్మన్ బుడ్డిగ శ్రీనివాసు మాట్లాడుతూ తెలుగు సినీ రంగానికి కళాకారునిగా ఆయన అందించిన సేవలను భావితరాలు స్మరించే విధంగా విగ్రహాన్ని గోదావరి తీరాన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలి తెలుగు సినిమా రంగంలో ఒక హాస్య నటుడికి అత్యున్నత పద్మశ్రీ అవార్డు దక్కిన ఘనత రేలంగి దేనన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎంపీ పరందరేశ్వరి, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాసు, బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రశాంతి ,ఎస్పీ నర్సింహ కిషోర్ , మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, మాజీ శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎంపీ మార్గానీ భరత్ రామ్,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఇతర ప్రజా ప్రతినిధులు నగర ప్రముఖులు, అధికారులు హాజరవుతారని అన్నారు. విగ్రహం ఏర్పాటుకు సంబంధించి ఇరిగేషన్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి ఇంజనీర్ల ,అధికారుల, దాతల సహాయ, సహకారాలకి ధన్యవాదాలు తెలిపారు. గెద్దాడ హరిబాబు మాట్లాడుతూ రేలంగి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం లో నగర ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో మార్గని సత్యనారాయణ, గెద్దాడ హరిబాబు, గూడూరి రాధిక, మార్గాని చంటి బాబు, కొండేటి భీమారావు,అత్తిలి రాజు, రేలంగి శేఖరు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు సూరంపూడి శ్రీహరి,జి అన్నపూర్ణ రాజు,బుడ్డిగ రవి, కుడిపూడి పార్థసారథి,కడియాల గోపికృష్ణ ,కేత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలోని కుటుంబాలకు వితరణ

### రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయ నిత్యవసర వస్తువులను పంపిణీ చేశాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రకృతి విపత్తులు వరదలు, భారీ వర్షాలు వలన నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చందా సత్రం పునరావాస కేంద్రంలో ఉన్న లంక గ్రామ కుటుంబా లకు శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ప్రభుత్వం నుంచి రు. 3 వేల రూపాయలతో పాటు నిత్యవసర వస్తువులను స్థానిక నాయకులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలి గోదావరి వరదలు వచ్చినప్పుడు. లంక గ్రామ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వరద తగ్గినందున పునరావవాస కేంద్రంలో తలదాచుకుంటున్న కుటుంబాలకు. రు. 3వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులైన 25 కిలోల బియ్యం, ఒక కిలో చొప్పున కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఆయా కుటుంబాలకు అందించమన్నారు. ప్రకృతి విపత్తుల వలన రాష్ట్రంలో ఎవరికి ఎటువంటి సమస్యలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వారిని తప్పనిసరిగా ఆదుకుంటుందన్నారు. అదేవిధంగా రాజమహేంద్రవరం నగరం 45 వార్డు ఇందిరానగర్ వద్ద రాజీవ్ కాలనీలో ముంపుకు గురైన 60 కుటుంబాలకు లబ్ధిని చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి స్వామి వారికి ఊంజల్ సేవ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నందివాడ వారివీధిలో వజ్రగణపతి ఆలయం శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు,శ్రీ సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ 23 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ లక్ష్మీగణపతిస్వామివారికి ఊంజల్ సేవ వైభవంగా జరిగింది.పొత్తూరి యతిరాజ్ సంపత్ కుమార్ రేణుక, వారి కుమారుడు వెంకట సత్యనారాయణ సుమ దంపతుల ఆధ్వర్యంలో ఊంజల్ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఊంజల్ సేవలో పాల్గొని స్వామివారిని సేవించారు. అనంతరం స్వామివారికి పురోహితులు బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ ఏకాదశ హారతులు ఇచ్చారు.నిత్యపూజ కార్యక్రమంలో మిరియాల భాస్కర్ రాధిక,సున్నపు వెంకటేష్, గీతాంజలి దంపతులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదిలక్ష్మి భజన మండలిచే భజన కార్యక్రమం జరిగింది. ఊంజల్ సేవలో సూర్యకుమారి, ఆషా, వెంకట నాగ హిమబిందు, అనంతలక్ష్మి, వెంకటలక్ష్మి, నాగ మహాలక్ష్మి, రజని, కుమారి, సత్యవాణి,రమణి, ప్రియదర్శిని,, శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఆంధ్రా భద్రాద్రి ఆలయ స్లాబు నిర్మాణానికి
## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యప్రభ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై శ్రీమద్ రామాయణ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి సుబ్బారావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీరామ నామ క్షేత్రము ఆంధ్రా భద్రాద్రి ఆలయ స్లాబ్ నిర్మాణం ఈ నెల 19నగురువారంజరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్నం రాజా, పుష్పారెడ్డి,పత్రి రమణ,గానాల గంగాధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు స్వామిజీలు,గ్రామ పెద్దలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హాజరు అవుతారని తెలిపారు. అలాగే ఉదయం నుండి భజన సంకీర్తనలు, కోలాట నృత్యాలు వంటి వివిధ రకాల సాంసృతిక కార్యక్రమాలతో నిర్వహించబడుతుందన్నారు


### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్బంగా
## పలు సేవా కార్యక్రమాలు



**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు మరియు సేవాపక్షోత్సవాల ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు .మంగళవారం ప్రతిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆయన ఆధ్వర్యంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు పాలు,రొట్టె పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మరియు ప్రతిపాడు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు కూరాకుల రాజా,ఏలేశ్వరం రూరల్ మండల వైస్ ప్రెసిడెంట్ పతివాడ వెంకటేశ్వరరావు, నాయకులు, డి.సూరిబాబు, గొడుగు నల్లబ్బాయి, ఉలవల నాని,సిద్దల శివ, అలిమిలి శ్రీనివాస్, దొడ్డిపట్లసుబ్బారావు, పలార్శ్రీను, పెద్దిరెడ్డి శ్రీను, కుప్పాల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### చిడిపి ఎంపీయుపి స్కూల్ ఉపాధ్యాయులు దాతృత్వం
**- వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం**

**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఏ.ఎస్.ఓ జోడాల వెంకటేశ్వరరావు రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో చిడిపి ఎంపీయుపి స్కూల్ టీచర్స్ సహకారంతో చిడిపి గ్రామంలోని క్యాన్సర్‌తో బాధపడుతున్న బట్టు సుదీర్ కుమారుడు రాజ్ వర్ధన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయంతో 29,000రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఓ జోడాల వెంకటేశ్వరరావు,రమాదేవి ,టీచర్ మోహన్,ఆర్ఎంపిడాక్టర్ వెంకటేశ్వర్లు,దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధి ప్రత్తిపాటి అబెద్నెగో, కిషోర్ ,అర్చన, దమయంతి, నికిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు

- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- ప్రజలందరూ భాగస్వాములు కావాలి: కమిషనర్ భావన
- కాకినాడ జిల్లాలో ప్రారంభమైన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు
- నగరంలో విద్యార్థుల మానవహారం..
- పాల్గొన్న జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు








**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని, కాకినాడ నగరాన్ని క్లీన్డ్ సిటీగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అది అందరి బాధ్యత అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిసరా పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ముఖ్యంగా కాకినాడ ప్రజలు పారిశుధ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా దోమల నివారణ చేపట్టాలని, ఇళ్ల దగ్గర చెత్త లేకుండా చూసుకోవాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక కొండయ్యపాలెం ఫ్లైఓవర్ సమీపంలో ఏర్పాటు చేసిన మానవ హారం, పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలను కమిషనర్ భావన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛతా కీ భాగీధారీ, సంపూర్ణ స్వచ్ఛతా సేవ, స్వచ్ఛతా సివీర్ ఇలా మూడు విభాగాలుగా నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి కాకినాడ నగరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. మొదటి థీమ్ స్వచ్ఛతా కీ భాగీధారీలో ప్రజలకు పూర్తిగా పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడంతో పాటు, శానిటేషన్ మెరుగుపరిచి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. రెండో థీమ్ సంపూర్ణ స్వచ్ఛతా సేవలో భాగంగా ఎక్కడైతే చెత్త పేరుకుపోయిందో అలాంటి బ్లాక్ స్పాట్, గార్బేజ్ ప్రాంతాలను సంపూర్ణంగా శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే సఫాయి కార్మికుల ఆర్యోగ్యానికి పెద్దపీట వేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించడం, బాగా పనిచేసేవారిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం విద్యార్థినీవిద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, నగర ప్రజలు నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతామని, తాము నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. సెల్ఫీలు, సిగ్నేచర్‌లు చేశారు. విద్యార్థినీవిద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఇలా అందరూ భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ టీకే సుధాకర్, ఎస్ఈ సత్యకుమారి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, తదితరులు పాల్గొన్నారు.

### నగర సమస్యలపై దృష్టిసారించాలని
# పౌర సంక్షేమ సంఘం వినతి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ సిటీ సమస్యలపై జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్కు ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో పౌర సంక్షేమ సంఘం నాలుగు వినతి పత్రాలు సమర్పించింది. సామర్లకోట కాకినాడ జాతీయ రహదారి కెనాల్స్ 40 శాతం వెడల్పు తగ్గి పోయాయని ఇంద్రపాలెం లాకులు, బ్రహ్మం గారి మఠం, వినాయక సాగర్, ఏటిమొగ ఎర్రరోడ్డు వైపు సముద్రానికి కలిసే ఉప్పుటేరు 80 అడుగుల మార్గం కుంచించు కుపోయిందని ముంపు నివారణకు ముందస్తు ప్రక్షాళన చర్యలు చేపట్టాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ) జిల్లా పరిషత్లో చర్చ చేశారని పై స్థాయికి తెలియజేసామని ముంపు నివారణకు యాక్షన్ ప్లాన్ చేపడతామన్నారు. కుళాయి చెరువు పార్కు తూర్పు వైపు, జవహర్ వీధి స్వామి వివేకానంద కాంస్య విగ్రహం గేటును వేళల ప్రకారం తెరిపించాలని, బయట పార్కింగ్కు వీలుగా సైకిల్ ట్రాక్ గొట్టాలు రోడ్డు మీద మూడు అంగుళాల ఎత్తులో నిర్మించిన సిమెంట్ రాళ్ళు తొలగించాలని మరో వినతిలో కోరారు. బాలాత్రిపుర సుందరి కోనేరు నీరు ఆవరణ అపరిశుభ్రంగా వున్నందున దేవతా విగ్రహాలు నాగ శివలింగం డంపింగ్ చెత్తలో కూరుకుపోయి వున్నందున క్లీన్ అండ్ గ్రీన్తో ఆధ్యాత్మిక పార్కుగా అభి వృద్ధి చేసేందుకు ఎండో మెంట్స్ మున్సిపల్ కార్పోరేషన్ సమన్వయంతో చేపట్టాలని కోరారు. సిటీలో డెంగ్యూ కేసులు కాకినాడ జిజిహెచ్ రికార్డుల ప్రకారం గత వారంలో మూడు కేసులుండగా 66 కేసులు ప్రయివేటు ఆసుపత్రుల్లో వెలుగు చూస్తున్నాయని ఐజిజి ఐజిఎం టెస్టింగ్ కిట్స్ నిషేధం చేసినప్పటికీ వీటిని వాడడం వలన పాజిటివ్ ఏర్పడి డెంగ్యూగా వేల రూపాయల దోపిడీ జరుగుతున్నదన్నారు. జీజీహెచ్లో ఆర్టిపిసిఆర్ టెస్టు వున్నప్పటికీ అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణ రూరల్ పిహెచ్సిల తరహాలో నడవడక డాక్టర్ల సిబ్బంది లేక సచివాలయం ఏఎన్ఎంలు ప్రభుత్వ వేళలకు రావడం వలన ఉదయం 9గంటల నుండి జరగాల్సిన వైద్య పరీక్షలు జరగడం లేదన్నారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలోకి అర్బన్ సెంటర్లు తీసుకు రావడం వలన నిధులు వైద్యులు సిబ్బంది నిర్వహణ పెరుగుతుందన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో డెంగ్యూ లెక్కలు పరిగణన వహించాలని డూప్లికేట్ డెంగ్యూ నివారణ చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మంగళవారం కలెక్టరును పిజిఆర్ఎస్లో కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై విస్తృత ప్రచారం




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** రైతుల్లో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిగించేందుకు వివిధ గ్రామాల్లో కార్యకర్తలు వ్రాసి ప్రసారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ డీపీఎం ఇలియాజర్ మాట్లాడుతూ రైతన్నలు క్రమేపి రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారు అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంతో పాటు రైతన్నలు పెట్టుబడి తగ్గడంతో ఆర్థికంగా పరుపుష్టి పొందుతారన్నారు. వివిధ గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల గోడలపై స్వయంగా తమ కార్యకర్తలే రాస్తూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగిస్తున్నారన్నారు.

### తిరుమాలిలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో పాల్గొన్న
## సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని తిరుమాలి సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి స్వచ్ఛతే సేవ కార్యక్రమానికి సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి జడ్పీ హైస్కూల్ వద్ద మొక్కలు నాటి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి ఉషారాణి స్వచ్ఛతా సేవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రతి ఒక్కరూ విడిచిపెట్టాలని పిలుపునిచ్చారు. మానవ నిర్లక్ష్యంతో గ్లోబల్ వార్మింగ్ దుష్పరిణామాలు ఏర్పడి ఇటీవల భారీ వరదలు,ప్రకృతి విపత్తులు పెరిగాయన్నారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ప్రజల సహకారం కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ రామకృష్ణ,హెచ్ఎం ఎం.రాజకుమారి, సచివాలయం సిబ్బంది, ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 26న రాజమహేంద్రవరానికి వారాహి రథయాత్ర..

**- మున్సిపల్ స్టేడియంలో మహా రుద్రహోమం వెల్లడించిన నిర్వాహకులు బొమ్మా వెంకట రమణమూర్తి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వారాహి శక్తి పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన తిరుపతిలో వారాహి రథయాత్ర ప్రారంభిస్తున్నట్టు ఏలూరు జిల్లా పోలవరం మండలం కుంజవరం గ్రామానికి చెందిన బొమ్మా వెంకట రమణమూర్తి వెల్లడించారు. ఈ రథయాత్ర అక్కడ నుంచి నెల్లూరు, విజయవాడ, గుంటూరు మీదుగా ఈనెల 26వ తేదీ నాటికి రాజమహేంద్రవరం చేరుకుంటుందని తెలిపారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద ఈ రథయాత్రకు ఆదివారం ఉదయం 6 గంటలకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తారన్నారు. నగర పురవీధుల మీదుగా రథయాత్ర అనంతరం సాయంత్రం మున్సిపల్ స్టేడియానికి చేరుకుంటుందని అక్కడ సాయంత్రం 5 గంటలకు మహా రుద్రహోమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు ఎటువంటి రుసుము చెల్లించక్కర లేదని, అల్పాహారం, భోజనంతో పాటు అన్ని సౌకర్యాలను తామే కల్పిస్తామని వివరించారు. స్వచ్ఛంద సంస్థలు, వర్తక సంఘాలు, ఇతర సంఘాల ప్రతినిధులు, నగర ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టీటీడీ కళ్యాణ మండపంలో మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసామన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజలందరి సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఈ హోమాన్ని, రథయాత్రను నిర్వహిస్తున్నామని, హాజరైన వారికి మొక్కలు కూడా పంపిణీ చేస్తామన్నారు. మహా రుద్ర స్వామి ఈ యాత్రకు, హోమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి పాసులు కావాల్సిన వారు 7893159871, 9959695256 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. సమావేశంలో రాజమండ్రి ఇన్‌చార్జ్ శ్రీనివాస్, రాధాకల్యాణి, అమలాపురపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో మహా అన్నదానం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం,స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న ఆటో స్టాండ్ వద్ద గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన గణనాధుని ఆలయం వద్ద మహా అన్నదానాన్ని శ్రీ విజయ దుర్గ ఆటో స్టాండ్ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మాచరి నాగమృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో 5000 మందికి మహానదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మృత్యుంజయ శర్మ మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రుల సందర్భంగా గణనాధునికి ప్రత్యేక ఆలయం నిర్మించి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షుడు దుళ్ళ బాబు, ప్రెసిడెంట్ బొగ్గు వెంకన్న, సభ్యులు కోరుకొండ సాయి, నడికట్ల వెంకన్న, సిరిబోలు వీరబాబు, సుంకర శ్రీను, చిత్రాడ సత్తిబాబు, బుగత రాంప్రసాద్, గీశాల ప్రకాష్, నక్క విశ్వనాథ్, బిక్కవోలు ప్రదీప్, రోమాల రామకృష్ణ, సిరిబోయిన దుర్గ, ఆముదాలవలస అబ్బులు, శ్రీ లలిత ప్రింటర్స్ అధినేత పతివాడ పవన్ కుమార్ తదితరులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి





**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవా రం విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిలు హాజరయ్యారు. శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభివృద్ధితో పాటు ఇతర బీసీ కులాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. రాష్ట్ర పండుగగా విశ్వకర్మ మహోత్సవాలు నిర్వహించడం ఆనందించదగ్గ శుభ పరిణామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిఆర్ఓ డాక్టర్ ఎం తిప్పే నాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం లల్లి, కాకినాడ బీసీడబ్ల్యూఓ ముత్యాల సుబ్బారావు, పెద్దాపురం బీసీడబ్ల్యూఓ ఎన్ రాజేశ్వరి, నాయకు లు మాకిరెడ్డి భాస్కర్ గణేష్, మల్లిపూడి వీరు, ఆవుపాటి ఉమా శంకర్, డిబీసీడబ్ల్యూఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రవరంలో ప్రధాని నరేంద్ర మోడీ

## 75వ జన్మదిన వేడుకలు



**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ బాల్యం నుంచి దేశానికి చేసిన సేవలను జ్ఞాపకాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గూర్చి అన్నెం పున్నెం ఎరగని పసి చిన్నారి హృదయాలతో నెమరు వేసుకుంటూ తెలియజేసి పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. 10 సంవత్సరాల క్రితం మోడీ ప్రభుత్వం రాకముందు మన దేశం పదో స్థానంలో ఉండేది నేడు ఐదో స్థానాలకు వచ్చింది రేపు మూడో స్థానానికి రాబోతుంది అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రూరల్ మండలం అధ్యక్షుడు కూరాకుల రాజా మండల ప్రధాన కార్యదర్శి బండారు సూరిబాబు మండల ఉపాధ్యక్షులు గొడుగు నల్లబ్బాయి పతివాడ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధాన సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట రాఘవరావు బీశెట్టి పరదేశి తోట వీర మహేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పిల్లలకు నులిపురుగుల నివారణకు

# అల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలి

- డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వసుంధర





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లల్లో నులిపురుగులు నివారణకు అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ డాక్టర్ వసుంధర పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా రాజమండ్రి బైపాస్ రోడ్ లోని డి.ఎం. హెచ్.స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని, నులిపురుగులు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలన్నారు. అంగన్వాడి స్కూల్, కాలేజ్ లలో వున్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో 1నుండి19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. కావున ప్రతి తల్లితండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా స్కూల్, కాలేజీల పంపించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్ లో ఈ మాత్ర ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి. ఎం. ఎస్. ఎస్ విజయకుమారి, ఏఎన్ఎం పి.నాగ భవాని,పీకే రత్నం,ఆశా వర్కర్లు పద్మ,ఈ.పాప తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఈవి పెరియార్

# 146వ జయంతి వేడుకలు

- స్వీయ గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో
- భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాల ఆవరణలో



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మదర్ థెరిస్సా కళాశాల నందు స్వీయ గౌరవ ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఆసియా సోక్రటీస్ , సామాజిక , సాంఘిక ఉద్యమకారులు , ఆధునిక విప్లవాది,హేతువాది , స్త్రీ వాది , సామాజిక న్యాయం , సమానత్వం , స్వీయ గౌరవ పోరాటవాది , ద్రావిడ ఉద్యమ పితామహులు ఈవి పెరియర్ రామస్వామి 146 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాలరాజా పెరియార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రముఖ హేతువాది , సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్ , సాంఘిక , సామాజిక ఉద్యమకారులు ఈటె రాజేశ్వరరావు , విశిష్ట అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు , పి.డి.యస్.యూ డివిజన్ సెక్రెటరీ శివకుమార్ , పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పెరియార్ 1879 సంవత్సరం 17వ తేదీన బలిజ నాయుడైన వెంకటప్ప నాయకర్ , చిన్ని తాయమ్మళ్ దంపతులకు కోయంబత్తూరులో జన్మించారని , పెరియార్ కుటుంబీకులు మన తెలుగు ప్రాంతానికి చెందినవారని , పెరియార్ కుటుంబీకులు ఉత్తరాంధ్ర ప్రాంతం విజయనగరం జిల్లా నుండి మైసూర్ సంస్థానానికి వలస వెళ్ళారని , అక్కడి నుండి తమిళనాడులోని ఈరోడ్ లో స్థిరపడ్డారని అన్నారు. పెరియార్ శూద్ర కులానికి చెందిన వారని , మన దక్షిణ భారతదేశంలో నాయుడులు తమిళనాడులో నాయకర్లు. ఈ నాయకర్లు , నాయుళ్ళు హిందూ సమాజంలో శూద్రులు , ఒబిసీలు , హిందూ సమాజంలో ఈ సామాజిక వర్గాలకు సమాజంలో గౌరవం లేదని , అగ్రవర్ణాల వారికి సేవ చేయడమే ఈ శూద్రులు చేసే పని అని అన్నారు. పెరియార్ తన భావాలను సూటిగా చెప్పేవారని , పెరియార్ తన స్వంత ఆస్తినీ , వ్యక్తిగత సౌఖ్యాలనూ సమాజం కోసం త్యాగం చేసారని , ప్రజలు పెరియార్ ని (తమిళంలో పెరియార్ అనగా తండ్రి అని అర్థం) అని పిలుచుకునేవారని , హిందూ సమాజంలో ఆత్మగౌరవం లేదని , దేవుడు , పూజలు , మూఢనమ్మకాలు తప్పితే ఎక్కడా సమానత్వం లేదని , కులతత్వం , బ్రాహ్మణ పూజారి వ్యవస్థ దోపిడీ ఇవే ఉన్నాయని , మానవత్వం లేదని , సాటి మనిషి బాధను పట్టించుకోకుండా అతని కులం గురించి ఆలోచించే మనుషులు ఉన్న హిందూ సమాజంలో దేవుడు లేడని , బ్రాహ్మణ భావజాలంపై పెరియార్ పోరాటం చేశారని గుర్తు చేశారు. తన ప్రజలకు సామాజిక న్యాయం నిరాకరించే సమాజం ఆర్థిక , రాజకీయ సమానత్వం కోసం పోరాడే శక్తి గల నాయకులను సృష్టించ లేదని , రాజకీయ ఆత్మ గౌరవం , సాంఘిక ఆత్మ గౌరవం చెట్టపట్టాలు పట్టుకొని సాగుతాయని ఆ రెండూ ఒకటి లేకుండా మరొకటి అభివృద్ధి చెందవని , మనం సాంఘిక ఆత్మ గౌరవం సాధించినట్లయితే రాజకీయ ఆత్మ గౌరవం దానితో పాటే వస్తుందని , పెరియార్ అన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాల నిర్మూలన కోసం పాటుపడాలని , ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని , పెరియర్ ఆలోచన విధానాలతో విద్యార్థులు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయుడు , కె నిహాల్ , ఇసంపల్లి ముత్యం , మదర్ తెరిసా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ ఆధ్వర్యంలో

## మోడీ జన్మదిన వేడుకలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా నాయకుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బిజెపి రాష్ట్ర నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యంసింగ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నక్కెళ్ళ బాబురావు క్రోవిడి సురేష్, ఎన్ ఎస్ ఎస్ చంద్రశేఖర్ సౌజన్యంతో స్థానిక జీవకారుణ్య వృద్ధ ఆశ్రమంలో వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తూ ప్రపంచంలోనే దేశాన్ని గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు మోదీ అని రాష్ట్ర అధ్యక్షురాలు స్థానిక ఎంపీ పురందేశ్వరి ఆదేశానుసారం ఆయుష్మాన్ భారత్లో 70 సంవత్సరాల వృద్ధులు అందరికి ఐదులక్షల ఉచిత ఆరోగ్య బీమా ఇచ్చిన సందర్భంగా వృద్ధులకు ఈకార్యక్రమంలో చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మోడీకి ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హేరాచంద్ జైన్, చౌదరి, లలిత జైన్, తంగుడు వెంకటరావు,చింతపల్లి సతీష్, రౌతు వాసు ,మా ఊరి సత్యనారాయణ, తులసి, కేవీపీ లక్ష్మి ,రమణ కుమారి, పసుపురెడ్డి గోవింద్, రాజేశ్వరి ,కొల్లాపూర్ ,శ్రీను, రొక్క ఉమా, రావేని మోహన్, గణేష్, రెడ్డి ఈశ్వరరావు తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

### అవిడి వానపల్లి పిహెచ్సి బాలుర ఉన్నత పాఠశాలలో

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం అవిడి మరియు వానపల్లి పి హెచ్ సి ఆధ్వర్యంలో కొత్తపేట మండలం కొత్తపేట గ్రామంలో బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాల నందు ఈ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిలు గా జడ్ పి టి సి గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మార్గన గంగాధర్,సర్పంచ్ బూసి జయలక్ష్మి,యం పి డి డి ఓ ఇ.మహేశ్వర రావు,యం ఈ ఓ హరిప్రసాద్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో
- విశ్వకర్మ వేదిక ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు





**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి అనంతరం విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్రపాణిచారి ఆవిష్కరించారు. అనంతరం మహాదేవ సత్యనారాయణచారి , విజ్జగిరి రామాచారి మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ అని అన్నారు. విశ్వకర్మ వారి 5గురు కుమారులు 5 వృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావలసిన సంపను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని అన్నారు. శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మహిసాక్షి రామాచారి, ఆకోజు సునీల్ కుమార్, చలపాక మధు, అనసూరి చలపతిరావు, మొబగాపు ఆనంద్, వీరండి బ్రహ్మాచారి, తాతోలు దుర్గాచారి, పూసల శ్రీనివాసచారి, దురిశెట్టి రామాచారి, రావులోజు రాజేశ్వరచారి, పొన్నాడ బ్రహ్మాచారి, గాళ్ళ బ్రహ్మాచారి, ఆకోజు పృథ్వీ, బొల్లోజు జగన్మోహనాచారి, మొబగాపు నవీన్, ఈశ్వర్, తిప్పర్తి అనిల్ చారి, పరంకుశం వినోద్ చారి, ఆలేటి మహేష్ చారి, పగడ సురేష్ చారి, కోటోజు రమేష్ చారి, కోకిరాల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను

## అరెస్ట్ చేసిన ఆలమూరు పోలీస్



**కొత్తపేట, అలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన ఆలమూరు శివారు పంట పొలాల్లో ముగ్గురు వ్యక్తులు పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారి వద్ద నుంచి రూ.2420/- నగదు, ప్లేయింగ్ కార్డ్ లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే సత్యానందరావు






**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామ పంచాయతీ లో జరిగిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సత్యానందరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం సత్యానందరావు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వరరావు ,ఎంఈఓ హరిచంద్ర ప్రసాద్, త్సామా బాబు, బండారు బుల్లితాత, చీకట్ల అబ్బు, బండారు వీరబాబు, పప్పుల బుజ్జి, కట్టా శ్రీను,బండారు అబ్బులు, కడలి పార్థసారథి, కోలా రాంబాబు పంచాయితీ పాలకవర్గంమరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లైంగిక వేధింపులు చేసిన వారిని

## శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయి

**విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థిదశ నుండి చిన్నారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రావులపాలెం సర్కిల్ రూరల్ సీఐ విద్యాసాగర్ కోరారు. మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్సై ఎం.అశోక్ ఆధ్వర్యంలో మహిళలు,చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు,నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తప్పనిసరిగా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మహిళలు, చిన్నపిల్లలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లైంగిక వేధింపులు చేసిన వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో
# ప్రారంభమైన స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు

**- జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా పరిషత్, పంచాయతీ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణ, విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా -2024 గోడపత్రికను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మూడు అంశాలపై స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛతా భాగిదారి కింద గ్రామాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య అంశాలపై గ్రామ సభలు నిర్వహించడం, విద్యార్థులతో ర్యాలీలు, క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అదేవిధంగా సంపూర్ణ స్వచ్ఛతా కార్యక్రమం కింద గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావడం, నూతనంగా నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలను ప్రారంభోత్సవాలు నిర్వహించడం, గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సఫాయి మిత్ర సురక్ష కార్యక్రమం కింద గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడం, శానిటేషన్ కిట్స్ పంపిణీ, మహిళలకు వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో పీ.నారాయణమూర్తి, డీఎంహెచ్ఓ డా జే.నరసింహ నాయక్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని
# రాజమండ్రిలోనే కొనసాగించాలి

**- నగర ప్రజలు పరిశుభ్రమైన మంచినీరు కావాలి**
**- టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరంలో ఉన్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు గాఢ నిద్ర నుంచి మేల్కొనకపోతే చాలా సంస్థలు ఇక్కడ నుంచి తరలిపోయే ప్రమాదం ఉందని టీకే విశ్వేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పటికే బొమ్మూరులో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ఈ ఏడాది అడ్మిషన్లు నిలిపివేసి తిరుపతికి తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ తరలిపోయినా తెలుగు విశ్వ విద్యాలయం సార్వత్రిక పీఠాన్ని ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేసారు. 16 ఎకరాల స్థలం, మంచి భవనాలు ఉన్నందున ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. సాంస్కృతిక రాజధానిగా ఉన్న రాజమండ్రిలో ఇటువంటి విశ్వ విద్యాలయం తరలిపోతుంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏం చేస్తున్నారని నిలదీసారు. దీనితో పాటు స్థానిక ఆర్వి నగర్‌లో ఉన్న మలేరియా జోనల్ కార్యాలయాన్ని ఇప్పటికే ఖాళీ చేసేస్తున్నారని దాన్ని కూడా మంగళగిరికి తరలిస్తున్నట్టు చెబుతున్నారన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన మురళీమోహన్ సెంట్రల్ జైల్ స్థలాన్ని 10 ఎకరాల మంజీరా హోటల్‌కు కట్టబెట్టారని, అదే ఆయన సాధించిన ఘనత అని ఎద్దేవా చేసారు. ఇటీవల మహా ఘనాపాటి విశ్వనాధ గోపాలకృష్ణకు టీటీడీ తరపున సన్మానం చేసారని, వారు వేద పాఠశాలకు స్థలం కేటాయిస్తే ఇక్కడ పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు తన దృష్టికి తెచ్చారన్నారు. ఓరియంటల్ సంస్కృత కళాశాలకు ఉన్న మూడెకరాల స్థల వివాదాన్ని పరిష్కరిస్తే అక్కడ మంచి వేద పాఠశాల స్థాపించడానికి అవకాశం ఉందన్నారు. నగర ప్రజలు కుళాయి పన్ను కడుతున్నారని, పరిశుభ్రమైన మంచినీరు కావాలని డిమాండ్ చేసే హక్కు వారికి ఉందన్నారు. ఈ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, నాయకులు బెజవాడ రంగారావు, మోతా శారద, అబ్దుల్లా షరీఫ్, చింతాడ వెంకటేశ్వరరావు, డాక్టర్ శేఖర్, జాలా నటరాజ్, దేవత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలెండర్ల డెలివరీ చార్జీల దోపిడీకి విరుగుడు ఇదే...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్యాస్ సిలెండర్ల డెలివరీ పేరుతో గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులు నుంచి అదనపు సొమ్ములను వసూలు చేస్తున్న దోపిడీపై అనేక విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఈ దోపిడీని అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్యాస్ డీలర్లు వినియోగదారుల్ని డెలివరీ ఛార్జీల పేరుతో దోచుకుంటూ ఉన్నాయని వస్తున్న ఆరోపణలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రవాణా చార్జీల రుసుములను నిర్దేశించినప్పటికీ అవి దస్త్రాలకే పరిమితం అయ్యాయి తప్ప అవి గ్యాస్ ఏజెన్సీల వద్ద గాని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద వినియోగదారుల ప్రయోజనార్థం ప్రదర్శించడం లేదు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిబంధనల ప్రకారం గ్యాస్ ఏజెన్సీ నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలోపు గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తే ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు. 5 కిలోమీటర్ల నుంచి 15 కిలోమీటర్ల వరకూ దూరానికి కేవలం రూ. 20 మాత్రమే ఛార్జీలు వసూలు చేయాలి. గ్యాస్ ఏజెన్సీ నుంచి 15 కిలోమీటర్లు దాటితే మాత్రం ఒక్కో సిలెండర్‌కు రూ. 30ల చొప్పున వసూలు చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. ఇకపై ఐదు కిలోమీటర్ల లోపు ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేకుండా.. సిలెండర్ రసీదులో ఉన్న రేటు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని రాష్ట్ర ప్రజలకు సూచించింది. ఈ మేరకు సిలెండర్ డెలివరీ కోసం ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాలని, అలా చేయని పక్షంలో సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి లేదా సేల్స్ అధికారికి తగు ఫిర్యాదు చేయవచ్చని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సూచించింది. ఎల్పీజీ వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్లలో లేదా ఆయిల్ కంపెనీ టోల్ ఫ్రీ నంబర్ 18002335555కు ఫిర్యాదు చేయవచ్చని సూచించింది.

# కంటి చూపు కోల్పోయిన ఆటోడ్రైవర్‌కు ఆర్థిక సాయం


**- ఆటో యూనియన్ జేఏసీ, పట్టణ ప్రముఖుల సహకారంతో**



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని జగదీష్ కాలనీకి చెందిన పోలిశెట్టి సురేష్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో అతను షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. షుగర్ లెవెల్స్ నియంత్రణలో లేకపోవడం వల్లన కంటి నరాలు దెబ్బ తిని కంటిచూపు కోల్పోయాడు. ఈ క్రమంలో పేద కుటుంబానికి చెందిన సురేష్ కు ఒక అబ్బాయి , ఒక అమ్మాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ పోషణ కష్టంగా మారడంతో సురేష్ పరిస్థితి తెలుసుకున్న భద్రాచలం ఆటో జేఏసీ నాయకులు మర్మం శంకర్ , కాకాని సురేష్ , ఆ కుటుంబానికి సహాయం చేయటంతో పాటుగా వైద్య సహాయం కోసం డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు విషయం తెలపగా అతనికి కచ్చితంగా ఏదో ఒక సహాయం చేస్తానని డాక్టర్ శివరామకృష్ణ ముందుకు వచ్చారు. ఆటో యూనియన్ జేఏసీ, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ఇద్దరూ కలిసి మంగళవారం నాడు 75 కేజీల బియ్యం , రూ6 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి , ఆటో డ్రైవర్ సురేష్ కు మనోధైర్యాన్ని ఇవ్వడంతో పాటుగా చూపు కోల్పోయిన కూడా ఎంతో మంది క్రీడల్లో రాణించి, పారా ఒలింపిక్స్ లో కూడా గోల్డ్ మెడల్స్ సాధించారని గుర్తు చేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకుని తను కూడా క్రీడల్లో రాణించాలని , తన సొంత సిటీ స్టైల్ జిమ్ లో ఉచితంగా శారీర దారుఢ్యం కోసం శిక్షణ ఇస్తానని తెలిపారు. అలాగే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దృష్టికి విషయం తీసుకువెళ్లి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్ , కాకాని సురేష్ , భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అర్జీల సత్వర పరిష్కారానికి
# కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ డీఆర్వో డా.డి.తిప్పేనాయక్‌బీ డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జెడ్పీ సీఈవో పి.నారాయణమూర్తిలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన 174 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించి అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వం పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత పది రోజులుగా భారీ వర్షాలు, వరదలు కారణంగా అర్జీల పరిష్కారాల ప్రగతిని సమీక్ష నిర్వహించలేదన్నారు. ఈ నెల 28, శనివారం అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారం, సన్నద్ధతో సమావేశాని హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ఆటో (రాపిడ్, ఉబర్, ఓల) సర్వీస్ ఛార్జులు పెంచాలి

**- ఏఐటీయూసీ అనుబంధంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు**
**- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆన్లైన్లో లో బుక్ చేస్తున్న రాపిడ్, ఊబర్,ఓలా ఆటో డ్రైవర్ల కు ఆయా యాజమాన్యాలు వసూలు చేస్తున్న సర్వీస్ ఛార్జీలు పెంచాలని మినిమం రూ60 రూపాయలు ఉండాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక అంబళ్ల సూర్యారావు భవన్ కార్యాలయంలో ది రాజమండ్రి ఆన్లైన్ రాపిడ్ ఊబర్ ఓలా ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి నాయకులు మధు తో పాటు వి కొండలరావు పాల్గొన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ రైల్వేస్టేషన్ డిమార్ట్ కంబాలచెరువు ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర బిజీగా ఉన్న ప్రాంతాల్లో కష్టమర్లు ఆన్లైన్ లో ఆటో బుక్ చేసుకుని అక్కడ ఆగితే అక్కడ ఉన్న ఆటో వారు ఆన్లైన్ ఆటో డ్రైవర్ లను ఇబ్బంది పెడుతున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ విషయంపై జిల్లా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేస్తామని కష్టమర్లను సుఖ ప్రయాణం కోసమే మా లక్ష్యం అని మధు అన్నారు రాబిడ్ బుకింగ్ లో సింగల్ రేటు కనపడాలని మధు డిమాండ్ చేశారు. ఫ్లెక్సీ ఫైర్ మైనస్ తీసివేయాలని ఈ విషయాలపై రాపిడ్ ఉబార్ ఓలా యాజమాన్యాలకు ఫిర్యాదులు అందజేస్తామని మధు తెలిపారు. ఆన్లైన్ డ్రైవర్ల ఐకమత్యం కోసం యూనియన్ ఏర్పాటు చేశామని త్వరలోనే జనరల్ బాడీ ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకుంటామని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ,శివ, చిన్నబ్బాయి, రాంబాబు, మరిదయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ కార్యాలయంలో
# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
**- తెలంగాణ ప్రజాపాలనకై మహనీయుల సేవలు చిరస్మణీయం**








**భద్రాద్రి కొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు , పోలీస్ అధికారులకు , సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు. నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మణీయమని ఎస్పీ రోహిత్ రాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు రవి, నరసింహారావు, లాల్ బాబు, ఎస్సైలు, డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అటకెక్కిన స్వచ్ఛత

**- దళితవాడల్లో కానరాని శుభ్రత**
**- రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం**






**రాజానగరం, కొండ గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొండగుంటూరు గ్రామంలో పారిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీని ఎస్సీ పేటలలో పలుచోట్ల చాల దారణమైన పరిస్థితులు నెలకొన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం కొందగుంటూరులో మాత్రం తూర్పు గోదావరి జిల్లా లో ఉన్నత అధికారుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఆయా ప్రాంతాలలో తొంగి చూడని వైనం కనిపిస్తుంది. ఎందుకీ ఈ చిన్న చూపు ప్రభుత్వ లోపమా అధికారుల లోపమా అంటు పలువరు అంబ్యతరం వ్యక్తంచేస్తున్నారు అధికారులు మాత్రం ఎవరు చూస్తారు, ఎవరు అడుగుతారు లే అంటూ నిరలక్షం వహిస్తున్నారు పలుచోట్ల డ్రైనేజీ వాటర్ నిలవ ఉండిపోయి దోమల వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న సమయంలో ఎవరి నిర్లక్ష్యంలో వారు ఉంటున్నారు అంటూ దీనిపై అధికారులు నాయకులు ఎప్పటికి స్పదిస్తారో వేచి చూడాలంటున్నారు.



# అందాల ముద్దుగుమ్మ

కన్నడ సినిమా గిల్లి తో 2009 లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు తెలుగు లో 2011 సంవత్సరంలో కెరటం సినిమా తో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా 2013 లో వచ్చిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమా ఆమె కెరీర్ కి టర్నింగ్ పాయింట్. లౌక్యం, పండగ చేస్కో, సరైనోడు, ధృవ, నాన్నకు ప్రేమతో, స్పైడర్ ఇలా వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో దాదాపు అయిదు ఆరు ఏళ్ల పాటు నటించిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ కు గత కొంత కాలంగా ఆఫర్లు చాలా తక్కువ అయ్యాయి. ఈ మధ్య కాలంలో రకుల్ సోషల్ మీడియాకే పరిమితం అయ్యింది. సినిమాలు పెద్దగా చేయకున్నా కూడా రకుల్ ప్రీత్ సింగ్ కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని ఆమె సోషల్ మీడియా పోస్ట్ లకు వస్తున్న రీచ్ ను బట్టి అర్థం అవుతుంది. హీరోయిన్ గా రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ పూర్వ వైభవం తెచ్చుకుని తీరుతుంది అంటూ ఇలాంటి ఫోటోలు షేర్ చేసిన సమయంలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా రెడ్ డ్రెస్ లో అందాల విందు చేస్తూ రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో అందాల రకుల్ ఎద సౌందర్యంకు నెటిజన్స్ నోరు వెళ్లబెడుతున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ రకుల్ ప్రీత్ సింగ్ సొంతం అంటూ ఈ ఫోటోలతో మళ్లీ నిరూపితం అయ్యింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో ఒక హిందీ సినిమా మరియు ఒక తమిళ సినిమా ఉంది. ఈ రెండు సినిమాలు విజయాలను సొంతం చేసుకుంటే సౌత్ మరియు నార్త్ లో ఈ అమ్మడు బిజీ అయ్యేనా అనేది చూడాలి. టాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు మళ్లీ నటించాలని ఆశ పడుతుంది.

సినీ వాయిస్ CINEMA

## మతి చెడింది ఇందుకే



తాజాగా తాప్సీ పన్ను షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో గుబులు రేపుతోంది. మునుపటి కంటే ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది ఈ లుక్ లో. అవును..! మాథియాస్ బో అందుకే పడిపోయాడు తాప్సీకి. దాదాపు దశాబ్ద కాలం పాటు సుదీర్ఘంగా ప్రేమాయణం సాగించిన తాప్సీ పన్ను అతడితో పరిచయం అయిన వెంటనే పడిపోలేదు. మొదటి చూపులోనే ప్రేమలో పడిపోలేదని ఇంతకుముందే తాప్సీ వెల్లడించింది. అతడు బోలెడన్ని టెస్టులు పాసయ్యాకే ప్రేమలో పడ్డానని తాప్సీ తెలిపారు. అయితే మాథియాస్ బో తాప్సీకి ఎందుకు పడిపోయి ఉండొచ్చు! అంటే.. ఇదిగో ఇక్కడ సమాధానం స్పష్టంగా ఉంది. తాప్సీ ఒక తెలుగింటి అమ్మాయిలా.. భారతీయ వనితలా చీరలో కవ్విస్తున్న తీరు దీనికి కారణం కావొచ్చు. విదేశీ వనితలతో పోలిస్తే భారతీయ స్త్రీల అందం హొయలు అంతా చీరలోనే దాగి ఉంది. అందుకే తాప్సీని చీరలో చూసి అతడు ఫ్లాట్ అయిపోయి ఉంటాడని అభిమానులు ఊహిస్తున్నారు. ప్రఖ్యాత కాస్మోపాలిటన్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాప్సీ తన ప్రేమాయణం గురించి ఓపెనైంది. మాజీ బ్యాడ్మింటన్ ఆటగాడు, కోచ్ అయిన మాథియాస్ బో ఇటీవలే తాప్సీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఇది రహస్య పెళ్లి కావడంతో పూర్తిగా బయటి ప్రపంచానికి క్లారిటీ లేదు. మరోవైపు తాప్సీ పన్ను పెళ్లి తర్వాత వరుస ఫోటోషూట్లతో అభిమానులకు టచ్ లోకి వస్తోంది. తాజాగా తాప్సీ పన్ను షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో గుబులు రేపుతోంది. మునుపటి కంటే ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది ఈ లుక్ లో. ఎర్ర కోకలో తాప్సీ అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. అలా నది ఒడ్డున ఆహ్లాదంగా ప్రశాంతవదనంతో తాప్సీ ఒక అందమైన పుష్పాన్ని వీక్షిస్తూ మైమరిచిపోయి కనిపిస్తోంది. ఆ రింగుల జుత్తు.. కాలికి కట్టిన తాయత్తు కాంబినేషన్ ఏంటో కానీ గమ్మత్తయిన తాప్సీ వ్యక్తిత్వానికి సింబాలిక్ గా కనిపిస్తున్నాయ్. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది. మాథియాస్ బో మతి చెడిపోయింది ఇందుకేనా?



## లైగర్ బ్యూటీ చిల్ మూడ్ ఫోజ్

బాలీవుడ్ స్టార్ నటుడు చుంకీ పాండే కూతురు అనన్య పాండే బాలీవుడ్ లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. టాలీవుడ్ లో విజయ్ దేవరకొండతో కలిసి లైగర్ సినిమాలో నటించింది. లైగర్ సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. ప్రస్తుతం హిందీలో రెండు మూడు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాధారణంగా అనన్య పాండే రెగ్యులర్ గా స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కానీ ఈసారి స్కిన్ షో చేయకుండా విభిన్నమైన ఔట్ ఫిట్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కాస్ట్యూమ్ లో కూడా భలే ఉందే అంటూ నెటిజన్స్ అనన్య పాండే షేర్ చేసిన ఈ పిక్స్ గురించి మాట్లాడుతున్నారు. చిల్ మూడ్ లో ఉన్నట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఆకట్టుకుంది. లైట్ పింక్ కలర్ డ్రెస్ లో అందాల అనన్య పాండేను చూడటం బాగుంది అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో అనన్య పాండే గత ఫోటోల మాదిరిగానే ఈ ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో మళ్లీ ఈ అమ్మడు సినిమాలు చేయాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. స్టార్ హీరోలకు ముందు ముందు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ అయ్యే అవకాశాలు లేక పోలేదు.

## చిన్నారి గండి గ్రామంలో నూతన వీధిలైట్లు

### ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర పర్యవేక్షణ




**దేవి పట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** చిన్నారి గండి గ్రామంలో వీధి లైట్లు కొత్తవి బిగుస్తున్న ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం, దేవారం గ్రామ పంచాయితీ పరిధిలోని చిన్నారి గండి గ్రామంలో వీధి లైట్లు కొత్తవి బిగించామని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, సచివాయలం ఎనర్జీ అసిస్టెంట్ జి.కృష్ణ, మడకం గంగన్న దొర,మడి మురళి,తుర్రం రామకృష్ణ దొర, తాటి గంగన్న దొర,పరద రమేష్,దేవారం గ్రామ పంచాయితీ గుమస్తా అడబాల పుల్లారావు మొదలైనవారు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన క్రెడాయ్ హోమ్ ఎక్స్ పో




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** క్రెడాయ్ రాజమహేంద్రవరం చాప్టర్ నిర్వహణలో మూడు రోజులపాటు జరిగిన ఎక్స్ పో ఆదివారం రాత్రి ఘనంగా ముగిసింది. స్థానిక జె ఎన్ రోడ్డులోని చెరుకూరి వీర్రాజు, సుబ్బలక్ష్మి కన్వేషన్ సెంటర్ లో జరిగిన ఈ ఎక్స్ పో ముగింపు కార్యక్రమానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులను, సాంకేతిక విధానాన్ని ప్రజలకు తెలియజెప్పే ఇలాంటి ఎక్స్ పో నిర్వహిస్తున్న క్రెడాయ్ నిబద్ధతగా పనిచేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను సోము వీర్రాజు అభినందించారు. క్రెడాయ్ చాప్టర్ గౌరవ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, చైర్మన్ సూరవరపు శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ మన్యం ఫణికుమార్ లు మాట్లాడుతూ ఇల్లు కట్టుకోడానికి, అపార్ట్ మెంట్ కొనుక్కోడానికి అందుబాటులో అన్ని వివరాలు ఉండేలా ప్రతి రెండేళ్లకోసారి నిర్వహిస్తున్న క్రెడాయ్ హోమ్ ఎక్స్ పో ఈ ఏడాది కూడా విజయవంతంగా ముందుకు సాగడం తమకు ఆనందంగా ఉందన్నారు. అన్ని వర్గాల వారు తమ హోమ్ ఎక్స్ పో సద్వినియోగం చేసుకున్నా రన్నారు. నిర్మాణరంగానికి సంబందించిన ఆర్కిటెక్ట్స్, డిజైనర్స్, నిర్మాణ రంగంలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరికరాలు,రుణ సదుపాయాల కోసం బ్యాంకర్లు, ఇలా అన్నిరకాల స్టాల్స్ ఇక్కడ ఏర్పాటు చేయడంతో పాటు గంట గంటకు లక్కీ డ్రా నిర్వహించి, సందర్శకులకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో క్రెడాయ్ రాజమహేం ద్రవరం చాప్టర్ గౌరవ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, చైర్మన్ సూరవరపు శ్రీనివాసరావు,ప్రెసిడెంట్ మన్యం ఫణికుమార్, జనరల్ సెక్రటరీ చల్లా బాల మురళి, జాయింట్ సెక్రటరీ వెలుమూరి భీమశంకరరావు, మాజీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, నరసింహారావు, రామకృష్ణ, సుమంత్, శేఖర్,పూడి శ్రీనివాసరావు, అజయ్, రవిప్రసాద్, హరి,తదితర క్రెడాయ్ సభ్యులు,అలాగే నగర టిడిపి అధ్యక్షుడు రెడ్డి మణి,బిజెపి నాయకులు యనమల రంగబాబు,కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...


- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

## పురుషోత్తపట్నం యూపీ స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం






**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ-1 పాఠశాలలో జాతీయ నులిపురు గుల దినోత్సవం జరిగింది. ప్రధానంగా ఒకటి నుంచి 19 సంవత్స రాల వయసు గల పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. దేశంలోని ప్రతి బిడ్డకు నులిపురుగుల రహితంగా మార్చడానికి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం, పిల్లలు మట్టిలో ఆడి చేతులు కడక్కుండా నోట్లో పెట్టుకోవడం, కలుషితమైన ఆహారం, మిఠాయిలు మరియు జంక్ ఫుడ్స్ తీసుకోవడం వంటి వివిధ కారణాలవల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందని దీనివల్ల కడుపునొప్పి, విరోచనాలు, కడుపు ఉబ్బరం, అలసట, బరువు తగ్గడం, భక్తిహీనత కలుగు తుందని ఆల్బెండ జోల్ టాబ్లెట్ నులిపురుగుల వల్ల వచ్చే అంటూ వ్యాధుల చికిత్సలు ఉప యోగిస్తారని వీరిని పిల్లలకు వేయడం వల్ల నులిపురుగులు చని పోయి రక్తం వృద్ధిచెంది పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియ జేశారు. అనంతరం స్థానిక ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలతో కలిసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పురుషోత్తపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన టిడిపి నాయకులు కారిచర్ల విజయశంకర్, మండ రాంబాబు, మీరా షరీఫ్(రాజు), గంగరాజు, వైద్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి రత్నకుమారి, ఏఎన్ఎం పద్మజ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మావతి, రామలక్ష్మి ఆశాలు జి వెంకటలక్ష్మి, డి మేరీ, ఎస్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో డీ వార్మింగ్ డే

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక రాజేంద్రనగర్ లోని మండల పరిషత్ పాఠశాల, ఎస్పీ కచేరీ పాఠశాల, విజయదుర్గ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీ వరప్రసాద్,గౌతమి జీవకారుణ్య సంఘం మాజీ ధర్మకర్తలు జక్కంపూడి అర్జున్, బళ్ళా శ్రీనివాసరావు లు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి రామకృష్ణ, సచివాలయం హెల్త్ సెక్రటరీ శేషకుమారి, ఆశాకార్యకర్తలు కె హవీలా కుమారి, ఎన్ మహారాణి, ఎ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com